


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

యువత భవిత కోసం...
ప్రజల బతుకు కోసం...
రాష్ట్ర భవిష్యత్ కోసం... యువగళం పాదయాత్ర

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH




# మొదటిరోజు సూపర్‌స్టార్ట్

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దోపిడీ, అసమర్థపాలనతో దగాపడ్డ ప్రజానీకానికి అండగా నేనున్నానన్న భరోసా కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ తొలిరోజు పాదయాత్రకు జనం పోటెత్తారు. తమ ఆత్మబంధువు, చంద్రన్న బిడ్డ లోకేష్ చారిత్రాత్మక యాత్రలో భాగంగా తమ వద్దకు వస్తున్న సమయంలో కుప్పం ప్రజలు ఆనందంతో కేరింతలు కొడుతూ జై చంద్రన్న, జై లోకేష్ నినాదాలతో హోరెత్తించారు. దారిపొడవునా ఆడపడుచుల హారతులు పడుతూ దిష్టితీస్తూ యువనేతను ఆశీర్వదించారు. యువతీ యువకులు డప్పు వాయిద్యాలు, తీన్మార్ దరువుల సందడి నడుమ డాన్సులు చేస్తూ ఉత్సాహభరిత వాతావరణంతో పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. కుప్పం ప్రజలు తమపై చూపుతున్న అభిమానానికి లోకేష్ మురిసిపోయారు. దారిపొడవునా తమకోసం వేచిచూస్తున్న వృద్ధులు, మహిళలు, యువతీయువకులను ఆప్యాయంగా హత్తుకుని పలకరించారు. చిన్నాపెద్దా తేడా లేకుండా కుప్పం ప్రజలు పాదయాత్రకు సంఘీభావంగా లోకేష్ తో అడుగులో అడుగు కలుపుతూ ముందుకు సాగారు.

**జాతినేతలకు యువనేత నివాళులు**

## వీరుడా.. విజయీభవ!
## యువగళానికి పోటెత్తిన జనసంద్రం
## అంబేద్కర్, ఎన్టీఆర్, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు నివాళులు

కుప్పం బస్టాండు సమీపంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగువాడి గుండెచప్పుడు నందమూరి తారకరామారావు, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు లోకేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువనేత నారా లోకేష్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. పాదయాత్ర కొనసాగే రోడ్లకిరువైపులా కుప్పంవాసులు పాదయాత్రలో పాల్గొనేవారికి మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీ సీనియర్ నేతలు, యువదళం వాలంటీర్లు దగ్గరుండి పర్యవేక్షించారు.

**ఉదయం నుంచే గెస్ట్ హౌస్ వద్ద ఎదురుచూపులు**

కుప్పంలోని ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్ లో బసచేసిన యువనేత లోకేష్ ను చూసేందుకు ఉదయం 9గంటలనుంచే కుప్పం ప్రజలు ఉత్సుకతతో ఎదురుచూశారు. అక్కడికి చేరుకున్న నాయకులు, కార్యకర్తలతో గెస్ట్ హౌస్ పరిసరాలు కిటకిటలాడాయి. అభిమానులకు అభివాదం చేస్తూ ఉదయం 10:05గంటలకు తన కాన్వాయ్‌లో జగన్నాథ ఆలయానికి పయనమయ్యారు. చంద్రబాబునాయుడు ఏ ముఖ్యమైన కార్యక్రమం తలపెట్టినా తొలుత పూజలు నిర్వహించే శ్రీ ప్రసన్న వరదరాజస్వామి దేవాలయానికి ఉదయం 10:20గంటలకు లోకేష్ చేరుకున్నారు. ఆలయ అర్చకులు, దేవస్థాన కమిటీ నాయకులు యువనేతకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం గోపూజ చేసి రాష్ట్ర చరిత్రను మలుపుతిప్పే మహాపాదయాత్రకు శ్రీకారం చుట్టారు.

# మీకు అండగా నిలిచేందుకే యువగళం పాదయాత్ర!

**- మీ తరుపున పోరాడతా ధైర్యంగా ఉండండి**
**- నిరుద్యోగ జేఏసి సభ్యులకు లోకేష్ అభయం**




ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మమల్ని నమ్మించి మోసం చేశారని నిరుద్యోగ యువతీయువకులు లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. యువగళం పాదయాత్రలో భాగంగా కుప్పంలో పర్యటిస్తున్న లోకేష్ ను శుక్రవారం మధ్యాహ్నం నిరుద్యోగ జెఎసి నేతలు కలిశారు. జగన్ అధికారంలోకి వచ్చాక 2.30 లక్షల

తరువాయి 2లో

# ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రం సర్వనాశనమైంది

**- యువగళం సభలో లోకేష్**

అరవై ఏళ్లకి పైగా ముఖ్యమంత్రులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పాటుపడ్డారు. ఒక్క చాన్స్ పేరుతో వచ్చిన జగన్ తన మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశాడని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. యువగళం పాదయాత్ర శుక్రవారం కుప్పంలో ఆరంభమైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి చేసిన హక్కుతో పాదయాత్ర చేస్తున్నట్టు చెప్పారు. యువగళం పేరు ప్రకటించగానే వైసీపీ నేతల ప్యాంట్లు తడిసి, పది మంది మంత్రులు నాపై విమర్శల దాడి చేశారన్నారు. ఏ హక్కుతో పాదయాత్ర చేస్తారని నన్ను వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. 25 వేల కిలోమీటర్లు సీసీ రోడ్లు వేయించిన ఘనత నాది. 25 లక్షల వీధి దీపాలు వేయించాను. ఐటీలో నలభై వేల మందికి ఉద్యోగాలు కల్పించిన మంత్రిగా వస్తున్నాను. ఎలక్ట్రానిక్స్ రంగంలో 40 వేల ఉద్యోగాలు



కల్పించింది నేనే. మూడుశాఖల మంత్రిగా చేసిన అభివృద్ధి హక్కుతో పాదయాత్ర చేస్తున్నానని వివరించారు. వైసీపీ పాలనలో రాష్ట్రానికి ఏం పీకారని ఆయన ప్రశ్నించారు. వైసీపీ మంత్రుల్లా వీధుల్లో డ్యాన్సులు వేస్తే పరిశ్రమలు రావన్నారు. కేసినోలు నడిపితే పరిశ్రమలు రావు మంత్రి గారూ! అని ఎద్దేవచేశారు.

తరువాయి 2లో

# ఒక్క ఛాన్స్‌తో రాష్ట్రం సర్వనాశనమైంది

(మొదటిపేజీ తరువాయి)

పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడింది ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ కృషితో తెలుగుజాతి ఆత్మగౌరవం పెరిగింది. చంద్రన్న పాలనతో దేశమే కాదు ప్రపంచానికే మన ఖ్యాతి పెరిగిందని చెప్పారు. 67 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్‌ని జగన్ వెనక్కి తీసుకుపోయాడని అన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, రైతులు, మహిళలు అంతా ఈ ప్రభుత్వం బాధితులే. ప్రభుత్వం అవినీతిపై మాట్లాడితే కేసులు, ఉద్యమిస్తే జైలు, రాష్ట్రం పరిస్థితిపై యువత ఆందోళనలు చూశాక వచ్చిన ఆలోచనే యువగళం ప్రభుత్వ అరాచకాలు, అవినీతిపై పోరాడే యువతకు యువగళం ఓ వేదిక కానుందని లోకేష్ వెల్లడించారు.

### జనాన్ని మోసం చేసిన జాదూ రెడ్డి

జగన్ మోహన్ రెడ్డి అంటే జాదూ రెడ్డి గుర్తొస్తాడని లోకేష్ చెప్పారు. మైసూర్ బోండాలో మైసూరు ఉండదు. జాదూరెడ్డి జాబ్ క్యాలెండర్లో ఉద్యోగాలు ఉండవని ఆయన విమర్శించారు. గ్రూప్1,2 నోటిఫికేషన్లలో 36 ఉద్యోగాల భర్తీకి ప్రకటన ఇవ్వడానికి సిగ్గులేదా జాదూరెడ్డి అని ప్రశ్నించారు. జాదూరెడ్డి యువకుల్ని మోసగించాడని అన్నారు. పాదయాత్రలో ప్రతీ గడప ఎక్కి 2.30 లక్షలు ప్రభుత్వ ఉద్యోగాలు తీస్తానని జాదూరెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఏటా 6500 కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తానన్న జాదూ రెడ్డి ఒక్క పోస్టయినా భర్తీ చేయలేదని అన్నారు. మెగా డిఎస్సీ అని, దగా చేశాడని ఆరోపించారు. జగన్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగాలు రాలేదనే నిరాశతో 300 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడినట్లు ఆయన పేర్కొన్నారు.

### జె ట్యాక్స్ ఫుల్లు, ఉపాధి నిల్లు

జె ట్యాక్స్ కోసం వేధింపులు తీవ్రం కావడంతో రిలయన్స్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ , హెచ్‌సీఎల్ టెక్, మెగా సీడ్ పార్క్ అమరరాజా కూడా పక్క రాష్ట్రాలకు తరలిపోయాయని లోకేష్ చెప్పారు. చిత్తూరు జిల్లాలో వేలాది మందికి ఉపాధి కల్పించిన అమర్ రాజా పరిశ్రమని పక్క రాష్ట్రాలకు తరిమేశారని అన్నారు. ప్రజాధనం తీసుకునే జీతగాడు సజ్జల అమరరాజా పోలేదు. మేమే పంపేశామని గొప్పగా చెప్పుకోవడం మన దౌర్భాగ్యమని అవేదన వ్యక్తం చేశారు. అమరరాజా వెళ్లిపోవడంతో 10 వేలు ఉద్యోగాలు యువత కోల్పోయిందన్నారు. పరిశ్రమ లన్నీ బై బై ఆంధ్రప్రదేశ్ అని చెప్పేసి తరలిపోతున్నట్టు చెప్పారు. అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించిన వ్యక్తి మన అధినేత చంద్రబాబునాయుడు అని లోకేష్ పేర్కొన్నారు. అనంతపురంనకు కియా మోటార్స్, బర్జర్ పెయింట్స్, జాకీ గార్మెంట్స్ కడప జిల్లాకి స్టీల్ ప్లాంట్, చిత్తూరు జిల్లాకి ఫాక్స్ కాన్, సెల్ కాన్, డిక్సన్, జోహో కంపెనీలు తీసుకొచ్చినట్టు వివరించారు. కర్నూలు జిల్లాకి సిమెంట్ కంపెనీలు, సోలార్ పవర్ ప్లాంటు, మెగా సీడ్ పార్క్ ఏర్పాటు అయ్యాయని అన్నారు. నెల్లూరు జిల్లాకి శ్రీసిటీ, హీరో మోటార్స్, అపోలో టైర్స్, సుజలాన్ తెచ్చినట్టు చెప్పారు. ప్రకాశం జిల్లా పేపర్ మిల్లు, గోదావరి జిల్లాలు-ఉత్తరాంధ్రకి అనేక పరిశ్రమలు తెచ్చారన్నారు.

ఐదేళ్లలో 5 లక్షలకు పైగా ఉద్యోగాలు తీసుకొచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదే అని చెప్పారు. మూడు రాజధానులు అంటున్న జాదూరెడ్డి ఒక్క పరిశ్రమా తేలేదు. ఒక్క ఇటుకా పెట్టలేదు అని లోకేష్ విమర్శించారు. జగన్ కేసుల కోసం జనం ప్రయోజనాలు తాకట్టు పెట్టారని ఆరోపించారు. ప్రత్యేకహోదా వస్తే ఉద్యోగాల వర్షం కురుస్తుందని మాయమాటలు చెప్పిన జాదూ రెడ్డి ప్రత్యేక హోదా ఏమైంది అని ప్రశ్నించారు. ప్రత్యేకహోదా కోసం ఢిల్లీ మెడలు వంచుతానని కేసుల కోసం జగనే మెడ వంచేశాడని విమర్శించారు. జగన్ కేసుల వల్లే ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా కోల్పోయిందని ఆరోపించారు.

### వలస పోయిన వారిని రప్పిస్తాం

వలసలనూ ఆపడమే తమ లక్ష్యమని లోకేష్ వెల్లడించారు. రివర్స్ మైగ్రేషన్ కోసం చర్యలు తీసుకుంటామన్నారు. దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉపాధి-ఉద్యోగాలు వెతుక్కుని వెళ్లిన తెలుగు వారిని తిరిగి తీసుకొచ్చేందుకు అనువైన వాతావరణం కల్పిస్తామని చెప్పారు.

### జగన్.. బుల్లెట్ లేని గన్

మహిళలకు అన్యాయం జరిగితే గన్ కంటే ముందు వస్తానన్న జగన్ ది తుస్ తుస్ గన్ అని లోకేష్ ఎద్దేవచేశారు. సౌండ్ ఎక్కువ పని తక్కువ అని విమర్శించారు. పులివెందులలో నాగమ్మ అనే దళిత మహిళని కిరాతకంగా చంపేస్తే న్యాయం జరగలేదని ఆరోపించారు. ఎమ్మిగనూరులో ముస్లిం సోదరి హజీరాని చంపేస్తే జగన్ గన్ ఏమైంది ? అని ప్రశ్నించారు. స్నేహలత, గాయత్రి, తేజస్విని,అనూష, వరలక్ష్మితోపాటు 900 మంది మహిళలపై అఘాయిత్యాలు జరిగితే ప్రభుత్వం స్పందించలేదన్నారు. 21 రోజుల్లో రేప్ నిందితులకు ఉరి వేస్తామంటూ దిశ చట్టం తెచ్చానని శాసనసభలో ప్రకటించాడు జాదూ రెడ్డి. ఏమైందయ్యా నీ దిశచట్టం. 900 మంది మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడిన వారిలో ఎంతమందిని 21 రోజుల్లో శిక్షించావో చెప్పు జాదూ రెడ్డి? అని మండిపడ్డారు.

### చీర, గాజులు పంపు డైమండ్ రాణీ

"మాట్లాడితే నాకు చీర,గాజులు పంపుతామని ఓ డైమండ్ అంటోంది మహిళా మంత్రి అయి ఉండి. మహిళల్ని కించపరిచేలా ఏంటా మాటలు? తల్లీ నీ దృష్టిలో చీర కట్టుకుని, గాజులు వేసుకునే మహిళలు చేతకానోళ్లా? చీర, గాజులు పంపించండమ్మా, మా అక్కాచెల్లెళ్లకు అవి కానుకగా ఇచ్చి, వారి కాళ్లు మొక్కుతా" అని లోకేష్ పేర్కొన్నారు. మీ నాయకుడిలా తల్లి, చెల్లిని మెడపట్టి బయటకి పంపేసేవాడిని కాదన్నారు. రూపాయి రూపాయి కూడబెట్టుకున్న మహిళల్ని సొమ్ము జాదూరెడ్డి గుంజేసుకున్నాడని ఆరోపించారు. పదిరూపాయలిచ్చి, బాదుడే బాదుడుతో వంద దోచేస్తున్నాడమ్మా! అని చెప్పారు. పెంచిన కరెంటు, చెత్తపన్ను బిల్లులపైనా జగన్ ఫోటో వేయడన్నారు. అమ్మఒడి ఇస్తున్నానంటూ ప్రకటనలపై జాదూరెడ్డి ఫోటో వేస్తాడని చెప్పారు. పెంచిన కరెంటు బిల్లుపైనా, చెత్త పన్ను బిల్లులపైనా ఫోటో వేసుకోడని తెలిపారు. అన్నీ పెంచుతూ పోతానని చార్జీలు, పన్నులు, నిత్యావసరాల ధరలు పెంచుతూ పోతున్నాడని ఆరోపించారు. త్వరలో చంద్రన్న వస్తాడు, మన దేవుడు వస్తాడు, పెంచిన పన్నులు, ధరలు తగ్గిస్తాడు అని హామీ ఇచ్చారు. మద్యనిషేధం హామీ ఇచ్చిన జాదూరెడ్డి బూమ్ బూమ్ బీర్లు, ప్రెసిడెంట్ మెడల్ విస్కీలు తెచ్చి పేదప్రజల్ని దోచుకుంటున్నాడని విమర్శించారు. జె బ్రాండ్స్ మద్యం తయారీ, అమ్మకాలన్నీ జాదూరెడ్డివేనన్నారు. కల్తీ మద్యంతో తెలుగింటి ఆడపడుచుల పుస్తెలు తెంపుతున్నాడని ఆరోపించారు.

### రైతు రాజ్యం చేస్తానని రైతుల్లేని రాజ్యం చేశాడు

రైతుభరోసా కేంద్రాలు, మోసాల నిలయాలని లోకేష్ చెప్పారు. నాణ్యమైన విత్తనాలు లేవు, ఎరువులు లేవు, డ్రిప్ పరికరాలు ఇవ్వలేదు. టమోటా పంటకు గిట్టుబాటు ధరలేదని ఆయన వివరించారు. ధాన్యం కొనుగోలు చేయడు, చేస్తే డబ్బులు ఇవ్వటంలేదన్నారు. రూ. 3,500 కోట్ల ధరలస్థిరీకరణ నిధి ఏమైందని ప్రశ్నించారు. ఒక్క పంటకైనా గిట్టుబాటు ధర ఇవ్వలేదని చెప్పారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి రైతుల మెడకు ఉరి బిగిస్తున్నాడన్నారు. వైసీపీ పాలనలో రైతుల ఆత్మహత్యల్లో ఏపీ 3వ స్థానం ఉందని తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో పడకేసిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకి నీరందించటంతో పాటు రైతుల పండించే ప్రతి పంటకీ గిట్టుబాటు ధర కల్పించడం, ప్రత్యేక కార్యాచరణ ద్వారా కౌలు రైతులను ఆదుకోవటం వంటి చర్యలు చేపట్టనున్నట్లు లోకేష్ భరోసా ఇచ్చారు.


## మన చంద్రన్న



### అలుపెరగని యోధుడు అవిశ్రాంత శ్రామికుడు

మహిళ, రైతు, యువజనుల అభ్యున్నతికి, బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి పాటు పడిన నిత్య కృషీవలుడు... అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం ప్రజల పక్షాన నిలిచే పోరాట యోధుడు..

నారా చంద్రబాబు నాయుడుగారి 45 ఏళ్ల ప్రజా ప్రస్థానం ఆగస్టు 15 నుంచి మీ ముందుకు...

మీ..
టి.డి.జనార్దన్


## యువతకు భరోసా యువగళం

గత మూడేన్నరేళ్ల నుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక నిరుద్యోగ యువత పరిస్థితి దయనీయంగా ఉంది. అధికారంలోకి రాగానే 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతి ఏటా జనవరి 1న జ్యాబ్ క్యాలెండర్ అంటూ ప్రగల్భాలు పలికిన జగన్ రెడ్డి నిరుద్యోగుల్ని నిలువునా మోసం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు లేక, రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాక, స్వయం ఉపాధికి ప్రభుత్వం నుంచి సహకారం లేక యువత భవిత ప్రశ్నార్థకంగా మారింది.ఉపాధి, ఉద్యోగాలు లేక రాష్ట్రంలో గత మూడేళ్లలో 21,575 మంది యువత ఆత్మహత్యలకు పాల్పడ్డారని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి చెప్పారు. నివేదిక ప్రకారం రాష్ట్రంలో 2019 ఏప్రిల్ నాటికి 4.0 శాతం ఉన్న నిరుద్యోగిత శాతం డిసెంబర్ 2022 నాటికి 7.7 శాతానికి పెరిగింది.

టీడీపీ 5 ఏళ్ల పాలనలో పరిశ్రమల ద్వారా 5.13 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారని నాటి మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డే అసెంబ్లీలో చెప్పారు. జగన్ రెడ్డి కమీషన్ల కక్కుర్తితో మూడున్నరేళ్లలో 17 లక్షల కోట్ల పెట్టుబడులు పొరుగు రాష్ట్రాలకు తరిమేసి 34 లక్షల మందికి ఉపాధికి గండి కొట్టారు. ఆదానీ డాటా సెంటర్ రూ.70వేలకోట్లు, రిలయన్స్ ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ రూ.15 వేల కోట్లు, లులూ గ్రూప్, రూ.2వేల కోట్లు, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, మెడ్ టెక్ జోన్, సింగపూర్ స్టార్టప్ సంస్థలు రూ.50వేలకోట్లు, హెచ్ సిఎల్, ఐబిఎం, ఫిన్ టెక్, హెచ్ఎస్ బిసి, విశాఖ రుషికొండ ఐటి సెజ్‌లో 14కంపెనీలు, గన్నవరం మేధా టవర్స్‌లో ఐటి కంపెనీలుపొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. అమరావతి నిర్మాణంతో 15 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుడితే జగన్ రెడ్డి అమరావతిని నిర్వీర్యం చేశారు.టీడీపీ హయాంలో 2 సార్లు డీఎస్సీ నిర్వహించి ?18 వేల ఉద్యోగాలిచ్చాం. కానీ ప్రతి ఏటా మెగా డీఎస్సీ అన్న జగన్ రెడ్డి ఒక్క టీచర్ ఉద్యోగం భర్తీ చేయలేదు.ఐటి అభివృద్ధితో 34 వేల ఉద్యోగాలు, స్కిల్ డెవలప్ మెంట్ ద్వారా 64,000 ఉద్యోగాలిచ్చాం. జగన్ రెడ్డి ఐటి కంపెనీలు తరిమేసి, స్కిల్ డెవలప్ మెంట్ ని నిర్వీర్యం చేశారు.నిరుద్యోగ యువతకు ప్రభుత్వ పనుల్లో కాంట్రాక్టులు ఇస్తానన్న జగన్ రెడ్డి ఎన్ని కాంట్రాక్టులిచ్చారు? ఎంతమందిని ?కాంట్రాక్టర్లుగా తయారు చేశారు ?మేం నిరుద్యోగ యువతకు 6 లక్షల మందికి ప్రతి నెలా రూ. 2 వేలు ఇస్తే జగన్ రెడ్డి దాన్ని రద్దు చేశారు.

ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ, కాపు కార్పోరేషన్ల యువతకు సబ్సిడీ,బ్యాంకు రుణాలతో స్వయం ఉపాధి కల్పిస్తే జగన్ రెడ్డి రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట కొట్టారు. 25 మంది ఎంపీలనిస్తే కేంద్రం మెడలు వంచి సాధిస్తానన్న ప్రత్యేక హోదా ఏమైంది? ఉద్యోగాలు లేక యువత గంజాయి, డ్రగ్స్ మద్యం వంటి వ్యసనాలకు బానిసలుగా మారుతున్నారు. జగన్ రెడ్డి మూడున్నరేళ్ల అరాచక పాలనలో రాష్ట్రం 35 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయింది. రాష్ట్రం ఈ పరిస్థితి నుంచి గట్టెక్కాలంటే తిరిగి మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. అందుకే లోకేశ్ యువగళం పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తేనే రాష్ట్ర యువత భవిత, రాష్ట్ర భవిష్యత్ మారుతుంది.

## మీకు అండగా నిలిచేందుకే యువగళం పాదయాత్ర!

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తానని ఎన్నికలకు ముందు అన్నారని, ప్రతి ఏటా డీఎస్సీ పోస్టులు భర్తీచేస్తానని చెప్పారని, 6,500 పోలీసు ఉద్యోగాలు భర్తీచేస్తానని హామీలు గుప్పించారన్నారు. ఆయన మాటలు నమ్మి వేలరూపాయల అప్పులు తెచ్చి కోచింగ్ తీసుకున్నాం. ఇప్పుడు ఏంచేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని తెలిపారు. దీనికి లోకేష్ సమాధానమిస్తూ మీ సమస్యలన్నీ నాకు తెలుసు. మీకు అండగా ఉండటానికే నేను యువ గళం పాదయాత్ర ప్రారంభించాను. మనోస్థైర్యం కోల్పోవద్దు. మీకు అండగా నేనుంటా. మీ సమస్యలపై పోరాడతానంటూ భరోసా ఇచ్చి ముందుకు సాగారు.

ఉత్తరాంధ్ర
చైతన్యరథం
https://www.telugudesam.org/



ప్రభుత్వ పాఠశాలలకు పైపై పనులు చేసి రంగులు వేస్తూ నాడు నేడు పేరుతో అభివృద్ధి చేస్తున్నామని వైసిపి నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇదేనా అభివృద్ధి అంటే...

- కొండ్రు మురళీ మోహన్‌రావు, మాజీ మంత్రి

## కుప్పం పాదయాత్రలో పాల్గొన్న కిమిడి నాగార్జున

చీపురుపల్లి నియోజకవర్గం ఇన్చార్జ్, తెలుగుదేశం పార్టీ నాయకుడు కిమిడి నాగార్జున లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నందుకు తిరుపతి వచ్చినట్టు తెలిపారు. కుప్పంలో జరగబోయే లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్రలో పాల్గొనేందుకు తానుకూడా పాల్గొన నున్నట్టు పేర్కొన్నారు. ఆయనతోపాటు వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి, బండారు అప్పలనాయుడు తదితర టీడీపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు. పాదయాత్రలో వైసిపి నేతల్లో వణుకు మొదలైందన్నారు.

## పాదయాత్ర విజయం కోరుతూ ప్రత్యేక పూజలు

టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ గజపతినగరంలోని నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద గల గణేష్ ఆలయంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మనాయుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంట్యాద శ్రీదేవి, మైథిలి ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.



## 101 కొబ్బరికాయలు కొట్టిన మత్స్యకార టిడిపి నేతలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ అచ్యుతాపురం మండలం పూడిమడకలో శుక్రవారం అంజనేయ స్వామికి టిడిపి నేతలు 101 కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. పాదయాత్ర 4000వేలు కిలోమీటర్లు 400 రోజులు దిగ్విజయంగా జరగాలని జగన్నాథ స్వామి ఆలయంలోఅభిషేకాలునిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టి ఎన్టియుసి ప్రధాన కార్యదర్శి కొండబాబు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర మరో చరిత్ర సృష్టిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాపు నాయుడు, టిఎన్టియుసిజిల్లా కార్యదర్శి పొన్నమాల కొండ బాబు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు ఎం. వెంకటరావు, మహిళాలు, కార్యకర్తలు పాలుగొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా రెపరెపలాడాలి

రానున్న ఎన్నికల్లో పార్వతీపురం నియోజకవర్గం లో టీడీపీ జెండా ఎగరడమే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడు డి.గోవిందరాజులు కోరారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ అధ్వర్యంలో టీడీపీ నాయకులు సన్మానించారు. నాయకులు, కె.వెంకటరావు, జి.ఉదయభాను, డి.మోహన్ రావు, జి.రవికుమార్, కె.తిరుపతిరావు, బి.గౌరునాయుడు, జె.రవికుమార్, కె.ప్రదీప్, ఎస్.భాస్కరరావు, ఎం.కార్తీక్ నాయుడు, జాగాన దనంజయ్, బి.రవి పాల్గొన్నారు.






టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పాదయాత్ర ప్రారంభం సందర్భంగా బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రంగోలీతో సంఘీభావం తెలిపారు.

# ఫ్లెక్సీ బ్యానర్లపై నిషేధమా.. ఇదేమి తీరు



వేలమంది కార్మికులు ఆదారపడి జీవించే ఫ్లెక్సీ బ్యానర్లపై ఎటువంటి ముందుచూపు లేకుండా నిషేధం విధించడం రాష్ట్ర ప్రభుత్వ దుందుడుకు చర్య అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజక వర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు శుక్రవారం మీడియాతో మాట్లాడారు. సింగల్ యూజ్ ప్లాస్టిక్ బ్యానర్లకే ప్రభుత్వం ఉత్తర్వులు వర్తిస్తాయని, పీవీసి ఫ్లెక్సీలపై జోక్యం చేసుకోవద్దని హై కోర్టు చెప్పినా మొండివైఖరితో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఎటువంటి అధ్యయనం చేయకుండా, రాష్ట్ర వ్యాప్తంగా 8 లక్షల మంది కార్మికుల జీవనోపాధి గురించి ఆలోచన చేయకుండా, కోర్టుల ఆదేశాలను గౌరవించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇంత కఠిన మైన నిర్ణయం తీసుకుందని ప్రశ్నించారు. లక్షల రూపాయలు బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని, అద్దెకు భవనాలు తీసుకొని, ప్రింటింగ్ మిషన్, పేపర్స్ కొనుగోలు చేసి ఫ్లెక్సీల ప్రింటింగ్ ద్వారా బతుకుతున్న వీరిపై ఇంత అనాగరికంగా ఎందుకు నిర్ణయం తీసుకున్నారని అడిగారు. దీంతో లక్షలదిమంది రోడ్డున పడతారన్నారు.

## చంద్రబాబును కలిసిన లలిత

శృంగవరపుకోట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, టీడీపీ అధినేత చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలో జరిగిన భేటీలో దూకుడుగా పని చేసి అత్యధిక మెజారిటీతో గెలుపొందాలని చంద్రబాబు, లలితకుమారికి సూచించారు. నియోజకవర్గంలో పుకార్లును నమ్మవద్దు అని 'బాదుడే బాదుడు', 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాల్లో రాష్ట్రంలో శృంగవరపుకోట నియోజకవర్గంలో ఎక్కువగా చేశారని, అదే ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని ఆమెకు దిశానిర్దేశం చేశారు. కష్ట కాలంలో పార్టీకి, కార్యకర్తలకు అండగా ఉన్నందుకు లలిత కుమారిని ఆయన అభినందించారు. భవిష్యత్ లోనూ ఇలాగే ఉండాలన్నారు.

## వైభవంగా శారదా పీఠం వార్షికోత్సవాలు

విశాఖ శారదా పీఠం వార్షికోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. పీఠాధిపతులు స్వరూపా నందేంద్ర సరస్వతి, ఉత్తరాధికారి స్వాత్మానందం సరస్వతి మహా స్వాములు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలతో వార్షికోత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా తొలుత గణపతి పూజ అనంతరం రాజ శ్యామల అమ్మవారికి, వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీఠం ప్రాంగణంలో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి యాగశాలను ప్రారంభించారు. వార్షికోత్సవానికి విచ్చేసిన భక్తులను ఉద్దేశించి పీఠాధిపతి స్వరూపానంద అనుగ్రహభాషణము చేశారు.

## పాదయాత్రకోసం ప్రత్యేక పూజలు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఈనెల 27న పూడమ్మ వనం వద్ద పూజలు నిర్వహించనున్నట్లు నెల్లిమర్ల నగరపంచాయతీ టిడిపి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి తెలిపారు. ఉదయం 8 గంటలకు పూడమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. నెల్లిమర్ల నగరపంచాయతీలోని 20 వార్డులకు సంబంధించిన కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## నారా లోకేష్ యువగళం విజయవంతం చేయాలి: వెంకటేష్

ప్రజలు కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ వారందరి తరుపున తన గళాన్ని వినిపిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ యువగళం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న నవ్యంధ్ర ప్రదేశ్ భవిష్యత్ భరోసా నారా లోకేష్ బాబుకి ప్రతిఒక్కరూ అండదండలు అందించి, పాదయాత్ర విజయవంతం చేయాలని శ్రీకాకుళం నగర టిడిపి అధ్యక్షులు మాదారపు వెంకటేష్ కోరారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడున్నర ఏళ్ళలో ప్రజా కంటక పాలన చేస్తున్నారని, ఏ వర్గ ప్రజలు సంతోషంగా లేరని యువత, నిరుద్యోగులను అన్ని విధాలుగా మోసం చేశారని మండిపడ్డారు.

# గోదావరి

చైతన్యరథం
https://www.telugudesam.org/

> నారా లోకేష్ పాదయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘట
> నలు చోటు చేసుకున్నా ప్రభుత్వమే బాధ్యత వహించాలి.
> ఇప్పటికే జగన్‌మోహన్‌రెడ్డిలో భయం పట్టుకుంది
> -జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే



## అరాచక పాలనపై యువగళమెత్తాలి



కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

కైకలూరు మండలం ఆటపాక గ్రామంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి ఏలూరు రోడ్డు వరకు యువనాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు కార్యకర్తలు నాయకులుతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు.మాజీ శాసనసభ్యులు జయమంగళ వెంకటరమణ ,జిల్లా పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ సభ్యులు, నియోజకవర్గం పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మండలపార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేమున్నాం.. మీ వెంటే

యువగళంకు మద్దతుగా తూర్పు, పశ్చిమ జిల్లా నేతలు లోకేశ్ యాత్ర జనం మధ్య సాగేలా పార్టీ తీసుకున్న నిర్ణయాలకు మద్దతు ప్రకటిస్తూ సంఘీభావంగా సోషల్ మీడియాల్లో పెద్ద ఎత్తున పోస్టులు పెట్టారు. నియోజకవర్గ పార్టీ కన్వీనర్‌లు చింతమనేని ప్రభాకర్, బడేటి చంటి, బలగం శ్రీనివాసరావు, ముదరబోయిన వెంకటేశ్వరరావు, జయమంగళ వెంకటరమణ సహా సీనియర్ నేతలంతా కుప్పం చేరుకున్నారు. వీరితోపాటు ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, మాజీ మంత్రి పీతల సుజాత, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, మాజీ జడ్పీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు, శ్యామసుందర్, పాలి ప్రసాద్, దాసరి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు తదితరులంతా తమ అనుచరులతో కలిసి అట్టహాసంగా కుప్పం వెళ్లారు. 'రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది. సైకో పాలన పోయి.. సైకిల్ పాలన రావాలి' అని అన్ని వర్గాలు కోరుతున్నాయి. లోకేశ్ తలపెట్టిన పాదయాత్రలో మమేకం కావాలి. యువత, మహిళలు, విద్యార్థి సంఘాలు, రైతు సంఘాలన్ని సంఘీభావంగా వెంట కదలాలి. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి చెందాలంటూ ఈ యాత్ర విజయవంతం చేయాల్సిందే' పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు పిలుపునిచ్చారు.

## కుప్పంకు తరలిన నేతలు

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ పలు నియోజకవర్గాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సైతం ఈ పూజల్లో పాల్గొనడమే కాకుండా ఆయన యాత్ర విజయవంతం చేయాలని దీవెనలు ఇచ్చారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న లోకేష్ యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా కుప్పం నుంచి శుక్రవారం ప్రారంభమైంది. భీమవరం నుంచి పార్టీ ముఖ్యనేతలు, మాజీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ కన్వీనర్‌లు, ముఖ్యులంతా కుప్పం బయలు దేరి వెళ్లారు. పాదయాత్ర ఆరంభ సూచికగా కుప్పంలో భారీ బహిరంగ సభలో పాల్గొనేందుకు తరలి వెళ్లారు. కుప్పంలో ఏర్పాటు చేసిన వేదికపై చేరేలా ముఖ్యులందరికి వీవీపీ పాసులను పార్టీ సమకూర్చింది.

# దుష్టపాలనకు చరమ గీతం

- యువగళం పాదయాత్ర విజయం కోసం పూజలు
- కుప్పంకు తరలివెళ్లిన తూర్పు, పశ్చిమ నేతలు

ఏదో మార్పు కోసం ఆశించిన ప్రజలు జగన్ చేతిలో మోసపోయామని తెలుసుకున్నారు. బాబు పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. అధికారం చేపట్టేవరకు అందరివాడిని అన్న జగన్‌మోహన్‌రెడ్డి పాలన పగ్గాలు పట్టిన తర్వాత అతనిలో ఉన్న అసలు రాక్షసత్వం బయటపడింది. మూడున్నరేళ్ల పాలన చూస్తే కేవలం ప్రతిపక్ష పార్టీలతోపాటు ప్రధానంగా టీడీపీపై కక్ష సాధింపు చర్యలు చేపట్టారు. వారికి సంబంధించిన ఆస్తులను ధ్వంసం చేయడం, ఆక్రమించుకునే విధంగా పాలన సాగుతోంది. దీంతో ప్రజలు విసిగిపోయారు. ధరలు చూస్తే ఆకాశాన్నంటాయి. ఈ ప్రభుత్వం ఎప్పుడుపోతుందా అని ఎదురు చూస్తున్నారు. అందుకే టీడీపీ చేపట్టిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి నీరాజనం పడుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలు తెలుసుకుని, అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు టీడీడి యువనేత నారా లోకేష్ చేట్టిన యువగళం పాదయాత్ర కుప్పంలో ప్రారంభమైంది. అందుకు మద్దతుగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ జిల్లాల ప్రజలు మేమున్నామంటూ గళమెత్తారు. యాత్ర విజయవంతం కావాలని పూజలు, పాదయాత్రలు చేస్తున్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ జిల్లాలలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కుప్పం పాదయాత్రలో



అడుగులు వేసేందుకు తరలివెళ్లారు. యువగళంకు వస్తున్న స్పందనతో అధికార వైసిపికి ముచ్చెమటలు పడుతున్నాయి. మంత్రుల నోళ్లు మూగబోయాయి. ఎవరికి వారం సొంత సర్వేలు చేసుకుంటున్నారు. అధినేత జగన్‌మోహన్‌రెడ్డికి కూడా ఏమి చేయాలో తెలియక యువగళం పాద యాత్ర సాగడానికి వీలు లేకుండా అక్రమ జీవోల ఆధారంగా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాని ఇవేవి ప్రజాగళం ముందు ఆగవని లోకేష్ పాదయాత్ర ప్రారంభంతోనే తెలిసిపోయింది.

## లోకేష్ యాత్ర విజయవంతం కావాలి



మునునూరు నుంచి ద్వారకా తిరుమలకు పాదయాత్రగా టీడీపీ నేతలు

టీడీపీ జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు మద్దతుగా మునునూరు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వెంకటాచల స్వామి ఆలయం నుంచి ద్వారకాతిరుమల వరకు పాదయాత్రను టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు దేవినేని డాలారాం జండా ఊపి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, లోకేష్ బాబు పాదయాత్ర విజయవంతంగా జరగాలని, కోరుతూ ఈ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక వెంకటాచల స్వామి ఆలయంలో టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. చెక్కపల్లి టీడీపీ ఎంపీటీసీ భర్త కాటేపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ భర్త సత్యనారాయణ, మాజీ జడ్పీటీసీలు కందుల పిచ్చయ్య,చిలుకూరి వెంకటేశ్వరరావు, కాట్రేనిపాడు టీడీపీ యువ నాయకుడు రాపట్ల ప్రతాప్, టీడీపీ జిల్లా కార్యనిర్ కార్యదర్శి గద్దె రఘుబాబు మునునూరు గ్రామ యువ నాయకుడు రేగుల ప్రకాష్‌ల ఆధ్వర్యంలో ఈ పాదయాత్ర ప్రారంభమైంది. మండల పరిధిలోని టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువగళంకు మద్దతుగా కాకినాడలో భారీ ర్యాలీ

జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మద్దతుగా కాకినాడ సిటీలో తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.కాకినాడ జిల్లా తెలుగు యువత అధ్యక్షులు యనమల శివరామకృష్ణుడు, వనమాడి మోహన్ వర్మ,వనమాడి హేమంత్, పట్టణ అధ్యక్షులు వీరు,కాకినాడ సిటీ తెలుగు యువత అధ్యక్షులు చింతలపూడి రవి,యువత బారి ఎత్తున పాల్గొన్నారు. శివరామకృష్ణ మాట్లాడుతూ ఈ పాదయాత్ర దిగ్విజయంగా కొన సాగాలని కోరారు.జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో మూడున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తానని మాయమాటలు చెప్పి యువతను అంధకారంలోకి నెట్టి వేశాడు. కుప్పంలో మొదలైన పాదయాత్రలో యువత భారీ సంఖ్యలో పాల్గొని వారి సమస్యలను ఈ పాదయాత్ర వేదికగా తెలియపరచుకోవాలన్నారు.

# అరాచక పాలన అంతం కోసమే యువగళమెత్తుదాం

- పాదయాత్రకు విజయవంతం కోరుతూ కాశీవిశ్వేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు



లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ నరసాపురం శ్రీ కాశీవిశ్వేరస్వామి ఆలయంలో పూజలు

తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటశ్వరరావు అన్నారు. నరసాపురంలోని శ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు 4 వేల కిలోమీటర్లు సాగుతోందని ఆయన తెలిపారు. పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకోనున్నారని తెలిపారు. కార్యక్రమంలో కోట లక్ష్మీనారాయణ,వాసిరెడ్డి మోహన్ రావు, జోనుబోయిన సోంబాబు, కాల్నీడి రాంబాబు, అనుమోలు సంధ్యా రాణి శ్రీనివాస రావు , చిలకా బాలయ్య, కాల్నీడి వెంకటరత్నం, సందేపూడి సాయి, భద్రం తదితరులు పాల్గొన్నారు.

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



బ్రిటీష్ వాళ్లను తరిమికొట్టిన ధైర్యం, తెగింపుతో రాష్ట్రాన్ని ఏలుతున్న నియంతృత్వ పాలకులను తరిమికొట్టాలి. రాష్ట్ర ప్రజలు ప్రశాంతంగా జీవించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి.

-వర్ల రామయ్య, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు



అంధకార పాలన నుంచి విముక్తి కోసం కుప్పంలో ప్రారంభమైన నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర(నాని), పార్టీ కార్యకర్తలు



పాదయాత్ర విజయవంతం కావాలని కుప్పంలో లోకేష్‌కు దుర్గమ్మ ప్రసాదం, కండువా అందచేసిన రైతు సంఘం నేతలు

## లోకేష్‌కు దుర్గమ్మ ప్రసాదం, కండువా

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా విజయవాడలో పార్టీ నాయకులు దుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు. సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి కుర్రా నరేంద్ర, దుర్గగుడి పాలకమండలి మాజీ సభ్యులు గూడపాటి పద్మ శేఖర్ తదితర రైతు నాయకులు నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని అమ్మవారి ప్రసాదం కండువా అందచేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ 400 రోజులు 4000 కిలోమీటర్లు పాదయాత్రలో రాష్ట్రంలోని రైతులందరూ, సాగునీటి సంఘాల ప్రతినిధులు, తెలుగు రైతు కమిటీ సభ్యులు పూర్తిగా పాల్గొంటారని తెలియజేశారు.

## కోయవారిపాలెంలో ఆంజనేయునికి పూజలు

ప్రత్తిపాడు మండలం కోయవారిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న అభయ ఆంజనేయ స్వామికి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు అయినంపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభ సమయానికి 108 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ మీరసావలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షరతులతో కూడిన అనుమతులు ఇచ్చినా.వారి నాయకులు కలిగిస్తున్న అవరోధాలను అధిగమించి కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు జరిగే నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గింజుపల్లి వెంకటేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షుడు చిన్నం శ్రీకాంత్, తిక్కిరెడ్డిపాలెం సర్పంచ్ మాకినేని జగన్ మోహన్ రావు.వెలివెళ్లి వెంకటసుబ్బారావు, చెన్నుబోయిన శ్రీనివాసరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



కోయవారిపాలెంలో ఆంజనేయునికి పూజలు చేస్తున్న టీడీపీ నేతలు



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో పాల్గొనేందుకు విజయవాడ నుంచిన కుప్పంకు నేతలు తరలి వెళ్లారు. పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ తొండపు దశరథ జనార్ధన్, మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, రాష్ట్ర అంగన్వాడి అధ్యక్షురాలు ఆచంట సునీత ఉన్నారు.

## ఎన్ని అడ్డంకులు పెట్టిన యువగళం ఆగదు



టీఎన్‌టియూసీ ఆధ్వర్యంలో బాపులపాడు మండలంలో పాదయాత్ర

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీఎన్‌టియూసీ కమిటీ ఆధ్వర్యంలో, టీఎన్‌నారా లోకేష్ పాదయాత్రకు మద్దతుగా బాపులపాడు టీడీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో కానుమోలు సీతారాములస్వామి గుడి నుంచి పాదయాత్ర చేపట్టారు. కార్యక్రమాన్ని మూల్పూరి వెంకటరత్నం జండా ఊపి ప్రారంభించారు. అభయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అనంతరం గన్నవరం నియజకవర్గ టీడీపీ ఇంచార్జి ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర చరిత్రను మార్చే యువగళం కార్యక్రమం చేపట్టిన తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు మద్దతు పలికారు. కార్యక్రమానికి ఎన్నో షరతులు పెట్టి మరి ప్రతి డివిజన్లలో పర్మిషన్‌లు తీసుకోవాలి అనడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. మీరు ఎన్ని అడ్డంకులు ఎన్ని ఇబ్బందులు పెటనా రాష్ట్రప్రజలు తెలుగుదేశం పార్టీని చంద్రబాబుని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రైతు కార్య నిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్, రాష్ట్ర రైతు కార్యదర్శి వేములపల్లి శ్రీనివాస రావు,మండల అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, టౌన్ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస రావు ,ప్రధాన కార్యదర్శి గార్లపాటి రాజేశ్వరరావు, పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు మొవ్వ వెంకటేశ్వరరావు, మచిలీపట్నం నియోజకవర్గం టీడీపి కార్యనిర్వహణ కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు వేగిరెడ్డి పాపారావు, పార్టీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల సూర్యం గన్నవరం నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మజ్జిగ నాగరాజు ,గన్నవరం నియోజవర్గ ఎస్సి అధ్యక్షులు కాంద్రు అజయ్ కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చౌటపల్లి చిరంజీవి ,కొండపల్లి వెంకన్న ,యలమంచిలి మూర్తి,బొల్లిగర్ల వెంకటేశ్వరరావు, బాణావతుల శీను ,నాగరాజు అచ్చెన వెంకటేశ్వరరావు, కంచనపల్లిరామారావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అరాచకాలు తెలిపేందుకే యువగళం

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు కొనసాగే యువగళం పాదయాత్రకు అపూర్వ స్పందన వస్తుందని క్రోసూరులోని సిద్ధిపాలెం ఆంజనేయస్వామి దేవ స్థానంలో స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాదాపుగా 400 రోజుల పాటు సాగే ఈ పాదయాత్ర చరిత్రలోనే ఒక మైలు రాయిగా నిలిచిపోతుందన్నారు. అధికార ప్రభుత్వం చేసే అవినీతి కార్యకలాపాలను, అరాచకాలను, ప్రజలకు తేటతెల్లం చేయడమే యాత్ర ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని నలుమూలలనుండి పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాదయాత్రకు మద్దతు తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా పని చేసిన టిడిపి మరల అధికారంలోకి వస్తుందని రాష్ట్ర ప్రజలంతా ఆశతో ఎదురుచూస్తున్నారని అన్నారు. పూజా కార్యక్రమంలో గుడిపాడు భాషా, కాంద్రు కాశయ్య, ఏపూరి నాగేశ్వరరావు, తోకా వెంకట్రావు, ఊరే రోశయ్య, మైనార్టీ నాయకులు షేక్ ముస్తఫా, దొడ్లేరు జాన్ సైదా, నలజాల కోటేశ్వరరావు, పిల్లకతువుల రామయ్య, కొమ్మినేని సతీష్, దుద్దుల యోహాను, మన్నెం పాపారావు, బొల్లా, మన్నెం శివ, మన్నెం శ్రీనివాసరావు, బండారు మైసూర్ బాబు, అనుములు పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్ర విజయవంతం కోరుతూ పూజలు

నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని టీడీపీ నేతలు గన్నవరంలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు, చర్చి, మసీదులో ప్రార్థనలు చేశారు. తెలుగు మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మండవ లక్ష్మి, మేడేపల్లి రమా దేవి, చిక్కవరపు నాగమణి, బుస్సే సరితాదేవి, కంభంపాటి లక్ష్మి, తంగిరాల మల్లేశ్వరి, కొత్తపల్లి తులసి, మోదుగుమూడి రాజేశ్వరి, రాధిక పాల్గొన్నారు.



గన్నవరంలో పూజలు, ప్రార్థనలు చేస్తున్న టిడిపి నేతలు

చైతన్యరథం

https://www.telugudesam.org/



లోకేష్ చేస్తున్న 'యువగళం' పాదయాత్ర మరో చరిత్రకు నాంది పలకాలి. ఈ పాదయాత్రను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలి.

– పరిటాల శ్రీరామ్

## 'యువగళం' విజయాన్ని కాంక్షిస్తూ పూజలు



నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని శ్రీసత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గం అమరాపురం మండలం బసవనపల్లి పంచాయతి శనేశ్వరస్వామి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న ఆధ్వర్యంలో టిడిపి నాయకులు శుక్రవారం 101 కొబ్బరికాయలు కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**పరిటాల శ్రీరాం ఆధ్వర్యంలో...**



లోకేష్ పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని కోరుతూ రాప్తాడు పరిటాల శ్రీరాం ఆధ్వర్యంలో ఆత్మకూరు మండల టిడిపి కార్యకర్తలు, నాయకులు శుక్రవారం స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు చేసి, 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బి.వెంకట నారాయణ, మాజీ కన్వీనర్ మనోరంజన్ పాపం పల్లి శ్రీనివాస్‌రెడ్డి, గోరి దిండ్ల మాజీ సర్పంచ్ బాలనాయక్,నాయి బ్రాహ్మణ రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షులు బొమ్మయ్య, హిందూపురం పార్లమెంట్ మహిళా అధికార ప్రతినిధి పెద్ద లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

**నార్పలలో...**



లోకేష్ తలపెట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని దైవాన్ని ప్రార్తిస్తూ నార్పల మండల కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో తెదేపా జిల్లా నాయకులు అలం వెంకట నరసానాయుడు ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు 101 కొబ్బరి కాయలు కొట్టారు. ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎలినాగప్ప , తెలుగు యువత జిల్లా కార్యదర్శి చంద్రబాబు, క్లస్టర్ ఇంచార్జ్ పీఎల్ లక్ష్మీనారాయణ, యూనిట్ ఇంచార్జ్ నాగేష్, టిఎన్‌టియుసి జాఫర్ వలి, మురళి, రామాంజనేయులు, తలారి హరీష్, వడ్డే మహేష్, హరీష్, మధు, పవన్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

**సింగనమలలో..**

యువగళం పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన సింగనమల తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ చిదంబర దొర మాజీ జెడ్పిటిసి శాలిని దొర, బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని కాశీ విశ్వేశ్వర స్వామి గుడి దగ్గర తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో సింగనమల నియోజవర్గంలోని ఆరు మండలాల నాయకులు కాశి విశ్వేశ్వర స్వామి గుడిలో నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టారు.

● కుప్పం.. జనసంద్రం

# తొలి అడుగు పడింది

## కుప్పంలో ప్రారంభమైన నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర



కుప్పంలో సాగుతున్న నారా లోకేష్ పాదయాత్ర.. (ఇన్‌సెట్‌లో) అభివాదం చేస్తున్న లోకేష్


ప్రజల సమస్యలు విని వారికి భరోసా ఇచ్చేందుకు తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. చిత్తూరు జిల్లా కుప్పం సమీపంలోని లక్ష్మీపురంలో శ్రీవరదరాజస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయం వద్ద నుంచి తొలి అడుగువేసి 'యువగళం' పాదయాత్ర ప్రారంభించారు. లోకేశ్ పాదయాత్ర ప్రారంభం ఈ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి తెదేపా శ్రేణులు తరలివచ్చాయి. ఇప్పటికే ముఖ్యనేతలు, కార్యకర్తలు కుప్పం చేరుకున్నారు. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ప్రముఖ సినీనటుడు బాలకృష్ణతో పాటు పలువురు తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సినీనటుడు తారకరత్న తదితరులు పాదయాత్రలో యువనేత వెంట నడుస్తున్నారు. కాగా పాదయాత్ర సక్సెస్ కావాలని కాంక్షిస్తూ రాష్ట్రంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. పలుచోట్ల నుంచి భారీగా పాదయాత్రకు తరలివెళ్లారు.

## వరదరాజులస్వామి ఆలయంలో లోకేష్ ప్రత్యేక పూజలు



నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం వరదరాజుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన లోకేష్ కు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. లోకేష్ వెంట బాలకృష్ణ, అచ్చన్ననాయుడు, రామ్‌మోహన్ నాయుడు ఉన్నారు.

## పాదయాత్రకు మద్దతుగా...



యువగళం పాదయాత్రకు టిడిపి శ్రేణులతో కలిసి హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ శుక్రవారం భారీ కాన్వాయ్‌తో కుప్పంకు బయలుదేరి వెళ్లారు. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గం తెదేపా నాయకులతో ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ టిడిపి శ్రేణులతో కలిసి వెళ్లారు. తంబళ్లపల్లె నియోజకవర్గ జి.శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు 150 వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. చిత్తూరు జిల్లా అధ్యక్షులు బి.కె పార్థసారథి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, జెడ్పిటిసి ఉమేష్, మడకశిర నియోజకవర్గం టిడిపి నాయకులు కార్యకర్తలో కలిసి కుప్పం వెళ్లారు.

## పేర్ని నాని ఆల్జీమర్స్ వ్యాధితో బాధపడుతున్నారు

– జవహర్

జగన్ పాదయాత్ర ఎందుకు చేశారు.
అన్న వదిలిన బాణం షర్మిళ ఏ ప్రయశ్చిత్తం కోసమో చెప్పాలి
లోకేష్ సంధించిన బాణాలు చూసి భయపడుతున్నారు.
కొడాలి నోరు అదుపులో పెట్టుకోవాలి.
మీరు ప్రెస్‌కు వచ్చారంటేనే మీ భయం తెలుస్తుంది.
పేర్ని కొడాలి అచ్చోసిన ఆబోతులా వున్నారు.
పెద్దఎత్తున ప్రజలు దళితులు పాల్గొంటే వారిని దద్దమ్మలని ఎలా అంటారు.
వారిలో అసహనం పెరిగింది.
అభద్రతతో మాట్లాడుతున్నారు.
లోకేష్ ప్రజలు పడుతున్న బాధలు తీర్చే ప్రయత్నమే యువగళం
దళితుల మాన ప్రాణాలు రక్షణకై భరోసా ఈ యాత్ర
మహిళలపై అఘాయిత్యాలపై ప్రశ్నించటానికే ఈ యాత్ర
ఆరంభానికే ఇంత అదిరిపాటైతే 4000కిలోమీటర్లు యాత్ర చేస్తే వైకాప పరిస్థితి ఏంటో చెప్పాలి.
కష్టాలు తెలుసు కావాలంటే అర్హత అక్కర్లేదు మానవీయ కోణం వుంటే చాలు.

చైతన్యరథం

కుప్పం తెలుగుదేశం కుటుంబం ఆత్మీయ స్వాగతానికి ధన్యవాదాలు. పాదయాత్ర ప్రారంభానికి తరలివచ్చిన పార్టీ పెద్దలు, నేతలు ,అభిమానులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

- నారా లోకేశ్, టీడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



https://www.telugudesam.org/

## ముమ్మరంగా ప్రారంభమైన ఇదేం ఖర్మ కార్యక్రమం



నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం ఇదేం ఖర్మ కార్యక్రమం ప్రారంభమైనది. శ్రీశైలం మండలం లో సున్నిపెంట, ఆత్మకూరు మండలంలో వెంకటాపురం, వెలుగోడు మండలం లో మాధవరం మరియు మహానంది మండలంలో ఇదేం కార్యక్రమాన్ని టిడిపి శ్రేణులు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం లో నియంత పోకడలను వివరిస్తున్నామని వారు తెలిపారు.



## యువగళం విజయవంతం కావాలని పాలకొల్లు చర్చిలో ప్రార్థనలు

నారా లోకేష్ చేపట్టిన మహా పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ పాలకొల్లు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు శుక్రవారం శంభునిపేట చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ఆ ప్రభువు దయతో లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ నేతలు దాసరి దాసరి రత్నరాజు పీతల శ్రీనివాస్, మాతా రత్నం రాజు, ప్రభుదాసు పాల్గొన్నారు.



## నారా లోకేష్ పాదయాత్రలో ప్రత్యేక ఆకర్షణగా బాలకృష్ణ

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుండి ఇచ్చాపురం వరకు చేపట్టిన పాదయాత్ర ప్రారంభం సందర్భంగా కుప్పంలో బాలకృష్ణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తన అల్లుడు నారా లోకేష్ తో కలిసి లక్ష్మీపురంలోని వరదరాజులస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. పాదయాత్ర ప్రారంభానికి నందమూరి తారకరత్న సైతం తరలి వచ్చారు. లోకేష్ పాదయాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని బాలకృష్ణ అన్నారు.





### యువగళం విజయవంతం కావాలని

# రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు

'యువ గళం' వైఎస్సార్‌సీపీ దౌర్జన్య పాలనను అంతం చేస్తుందని. రాష్ట్రంలో తప్పకుండా చరిత్ర సృష్టిస్తుందని టీడీపీ జిల్లా యువజన అధ్యక్షుడు యనమల శివరామకృష్ణ, కాకినాడ సిటీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, తెలుగుదేశం యువ నాయకులు వనమాడి మోహన్ వర్మ తెలిపారు. శుక్రవారం కాకినాడ టౌన్ హాల్ నుంచి లోకేష్ యువ గళం పాదయాత్రకు మద్దతుగా కాకినాడ సిటీ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ అధికారి చేయబడిన తర్వాత యువతలో తీవ్రంగా మోసం చేసిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అధికారి చేపట్టిన వెంటనే యువతకు 2. 30 ఉద్యోగాలు వేయడం జరుగుతుందని హామీ ఇచ్చి మర్చిపోవడం జరిగిందన్నారు. నారా లోకేష్ పాదయాత్ర ద్వారా యువతకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసే విధంగా యువత ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడిపి నాయకులు వనమాడి హేమంత్, గదుల సాయిబాబు, బుజ్జి, వి రవి, తుమ్మల సునీత రమేష్, రాజారావు, బాలాజీ, బొమ్మల చిన్న, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్రకు సంఘీభావంగా ఉరవకొండలో టీడీపీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఉరవకొండ టీడీపీ కార్యాలయం వద్ద నుంచి శ్రీమల్లేశ్వర స్వామి ఆలయం వరకు నినాదాలతో పాదయాత్రగా వెళ్లారు. అనంతరం శ్రీమల్లేశ్వర స్వామి ఆలయంలో యాత్ర విజయవంతం కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆలయంలో 101 టెంకాయలను కొట్టి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు రేగటి నాగరాజు, దేవినేని పురుషోత్తం, సర్రా కేశన్న, మోపిడి గోవిందు, చాబాల ఎర్రిస్వామి, కేశవనంద, ఇంద్రావతి వెంకటేష్, సుంకరత్నమ్మ, శంకర సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బేతంచర్ల పట్టణ పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో టిడిపి నాయకులు ఎల్ల నాగయ్య, షేక్షావలి చౌదరి, తిరుమలేష్ చౌదరి ఆధ్వర్యంలో పాదయాత్రను చేపట్టారు. నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని టిడిపి నాయకులు రంగాపురం నుండి మద్దిలేటి స్వామి ఆలయం వరకు శు క్రవారం పాదయాత్రను చేపట్టారు. మద్దిలేటి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామన్న ఎలక్షన్ లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని నాయకులు కోరారు.

# చంద్రబాబు సీఎం కావాలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని గుంతకల్లు పట్టణం పాత గుంతకల్లు వాల్మీకి విగ్రహం వద్ద టిడిపి పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు టి. కేశప్ప ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి నాయకులు 101 టెంకాయలను కొట్టారు. ఈ సంద ర్భంగా పార్లమెంటు బిసి సెల్ ఉపాధ్యక్షుడు టి. కేశప్ప, యువ నాయకుడు ఆర్. రాంతేజ్ గౌడు మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఎటువంటి అడ్డంకులు లేకుండా దిగ్విజయంగా పూర్తికావాలని, చంద్రబాబు నాయుడు సీఎం కావాలని శ్రీ వాల్మీకి మహర్షికి మొక్కుకున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, హను మంతు, బండారు రామన్న చౌదరి, జింకల జగన్నాథ్, ముక్కన్నగారి రామాంజనేయులు, కురుబ శివన్న, ఫజులు, నంటీశ్వర్, కృపాకర్, రంజాన్, ఫ్రూట్ మస్తాన్, రాయల్ మధు, లక్ష్మన్న, నల్లదాసరపల్లి గోపాల్, ఆటో ఖాజా, చికెన్ జగన్, రాంప్రసాద్, మాధవి, లక్ష్మి, కుళ్లాయప్ప, వి. రాముడు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



### లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

ప్రకాశం జిల్లా పొదిలి పట్టణంలోని శివాలయం నందు టీడీపి ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ ప్రధాప కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన కుప్పం నుండి యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. పాదయాత్రలో నారా లోకేష్ కు టిడిపి నాయకులు కార్యకర్తలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నట్లు పొదిలి టిడిపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం



ఆ సంవత్సరం ఈ రోజు

1865



లాలా లజపత్ రాయ్ జయంతి. భారత స్వాతంత్ర్య సమరంలో చురుగ్గా పాల్గొన్న తొలితరం నాయకుల్లో ఈయన ఒకరు.




27.01.2023 (శుక్రవారం)

కుప్పం శివారు పిఇఎస్ మెడికల్ కళాశాల (చిత్తూరుజిల్లా)

## పేదోళ్ల గూడు కూల్చడం ఏం న్యాయం ముఖ్యమంత్రి గారూ?


రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వ్యవస్థలను ధ్వంసం చేస్తూ సాగుతున్న అరాచకపాలనలో బాధితులైన వివిధ వర్గాలను కలిసి వారి కష్టసుఖాల్లో పాలు పంచుకోవడానికి యువగళం పేరుతో పాదయాత్రకు ఈరోజు కుప్పం నుంచి శ్రీకారం చుట్టాను. పాదయాత్రలో కుప్పం ప్రజలు నాపై చూపిన ప్రేమ చూశాక గత 35ఏళ్లుగా నాన్నపై ఇక్కడి ప్రజలు ఎంతటి మమకారం కలిగిఉన్నారో కళ్లారా చూడగలిగాను. కుప్పం ప్రజల హృదయాల్లో ఆయన స్థానాన్ని ఎవరూ చెరిపివేయలేరని తెలుసుకున్నాను.

తొలిరోజు పాదయాత్రలో నిరుద్యోగ యువత నన్ను కలిశారు. అధికారంలోకి వచ్చాక 2.30లక్షల ఉద్యోగాలిస్తానని గతఎన్నికల సమయంలో చెప్పిన జగన్మోహన్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయామని చెప్పారు. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పిన జగన్ మాటతో పేదకుటుంబాల నుంచి వచ్చిన మేం వేలాది రూపాయల అప్పులుచేసి కోచింగ్ తీసుకున్నామని వాపోయారు. మాట తప్పను...మడమ తిప్పనుఅని మీరుచెప్పే మాటలు నీటిమూటలే కదా సిఎం గారూ? మీ నిర్వాకం కారణంగా రాష్ట్రంలో లక్షలాది యువత నిరాశ,నిస్పృహల్లోకి వెళ్లి ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్న మాట వాస్తవం కాదా? భవిష్యత్తుపై కోటి ఆశలు పెట్టుకున్న నిరుద్యోగ యువతకు ఏం సమాధానం చెబుతారు?

తమ ఇంటిని వైసిపి జమానాలోని అధికారులు వచ్చి నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారని కుప్పంకు చెందిన శ్యామల అనే సోదరి కన్నీళ్లు పెట్టుకుంది. తమ 17 సెంట్ల కొద్దిపాటి భూమిలో మొక్కజొన్న పంటవేసుకుంటే ప్రభుత్వ భూమి అని చెప్పి పంటను ధ్వంసం చేశారని ధనమ్మ అనే మరో తల్లి వాపోయింది. ఇటువంటి వందలాది సంఘటనలు చూశాకే కదా మేం సైకోపోవాలి...సైకిల్ రావాలి అని నినాదం అందుకుంది? అవినీతి సొమ్ముతో ఊరి కొక విలాసవంతమైన ప్యాలెస్‌కట్టుకున్న మీరు... రెక్కాడితేగానీ డొక్కాడని బడుగుజీవుల గూడును కూల్చివేయడం ధర్మమా? ఆ పేదింటి మహిళల ఉసురు మీకు తగలదా జగన్ గారూ?!

నారా లోకేష్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి




# ఇది సజ్జల ప్రభుత్వం




జీవి రెడ్డి, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి

వైసిపి అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాల ఎనిమిది నెలలు కావస్తుంది. ఈ కాలంలో సీఎం జగన్ సభలు, ప్రారంభోత్సవాలకు తప్పితే సాధారణంగా బయటికి రాలేదు. వేరే రకంగా ప్రజలకు కనిపించింది లేదు. ఎక్కడ చూసినా సజ్జల రామకృష్ణా రెడ్డి పేరే వినిపిస్తుంటుంది. మీడియా సమావేశంలో కనిపించేది ఆయనే. ప్రభుత్వ నిర్ణయాలు చెప్పేది ఆ సజ్జలే. ప్రతిపక్షాలను విమర్శించేది ఆయనే. అంటే సజ్జల డిఫ్యాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యేలతో ఎంపీలతో మంత్రులతో ముఖ్యమైన విషయాలన్నీ మాట్లాడేది సజ్జలనే. ప్రభుత్వం నియమించే అన్ని కమిటీల్లో ఆయన ఉంటారు. ఉదాహరణకు ఉద్యోగుల పిఆర్సీ విషయంలో వేసిన కమిటీలో మంత్రులు ఉన్నప్పటికీ ప్రధానంగా మాట్లాడేది. ప్రభుత్వ అభిప్రాయాలు, నిర్ణయాలు చెప్పేది సజ్జలే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. సలహాదారుగా పాలన యంత్రాంగంలో కాలుమోపిన సజ్జల రామకృష్ణారెడ్డి ప్రస్తుతం రాజ్యాంగేతర శక్తిగా అవతరించి తన కనుసన్నలలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. 2019 నుంచి శాసనమండలికి జరిగిన అన్ని ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల ఎంపికలో తుది నిర్ణయం ఆయనదే. జగన్ మంత్రివర్గంలో రెండోసారి మార్పులు చేసినప్పుడు సజ్జల మార్క్ స్పష్టంగా కనిపించిందనడంలో ఎటువంటి సందేహం లేదు.సాధారణంగా ప్రభుత్వం నిర్ణయాలను ముఖ్యమంత్రులు ప్రకటిస్తుంటారు కానీ వైసిపి హయాంలో ఆ నిర్ణయాలను సజ్జలనే ప్రకటిస్తుంటారు. ఆయన ఎమ్మెల్యేలను చివరకు మంత్రులను సైతం లెక్క చేయరు.సాక్షి దినపత్రిక, సాక్షి టీవీలో ఏమి రాయాలో, ఏమి ప్రసారం చేయాలో నిర్ణయించేది కూడా సజ్జలనే. బహిరంగ సభలలో ముఖ్యమంత్రి జగన్ ఉపన్యాసాలను సైతం ఆయనే తయారు చేస్తుంటారు. కాంట్రాక్టర్లపై పెత్తనం చేస్తూ వసూళ్లకు ప్రాధాన్యత ఇస్తుంటారన్న ఆరోపణలు ఉన్నాయి. పార్టీ నాయకులు అంటే ఆయనకి ఎంత చులకన భావమో చెప్పనక్కర్లేదు. పోలీసు యంత్రాంగం మొత్తాన్ని తన చెప్పు చేతుల్లో ఉంచుకున్నారు. పార్టీ సీనియర్ నాయకులు అందరిపై జగన్‌కు చాడీలు చెప్పి అందర్నీ ఆయనకు దూరం చేశాడన్న విమర్శలు బోలెడు ఉన్నాయి.మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా ఎవరికి ఎన్ని సమస్యలు ఉన్నా సీఎం జగన్‌ను కలిసే అవకాశమే రాదు. అవన్ని సజ్జల రామకృష్ణారెడ్డి దగ్గరే విన్నవించుకోవాలి. ఆయనకు ఇష్టముంటే సీఎం దృష్టికి తీసుకు వెళతారు. లేదంటే లేదు. జగన్ పేరుకు ముఖ్యమంత్రి అయినా పాలన మొత్తం నడిపేది సజ్జల రామకృష్ణారెడ్డి అన్నది అందరికీ తెలిసిన విషయమే.

WATCH LISTEN

## ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మెడపై కత్తి

అన్ని వర్గాల ప్రజలతో చెలగాట మాడుతున్న జగన్ సర్కార్ కన్ను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులపై పడింది. వారిని ఇంటికి సాగనంపేందుకు పథకాలు రచిస్తున్నది. ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా జగన్ నోటికి వచ్చిన హామీలు ఎన్నో ఇచ్చారు. అధికారంలోకి వస్తే అది చేస్తాం ఇది చేస్తాం అంటూ ప్రజలకు నమ్మబలికారు. వాటిలో పలు హామీలను మర్చిపోయారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడం ఆ హామీలలో ఒకటి. ఇప్పుడేమో ఉన్న ఉద్యోగులకు ఎసరు పెట్టే ప్లాన్ అమలు చేయబోతున్నారు. 50 వేల మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వీడ్కోలు పలికారు. ఇంతటితో ఆగకుండా మరో రెండున్నర లక్షల మంది ఉద్యోగాలు ఊడబెరికేందుకు రంగం సిద్ధం చేశారు. మొదటగా పదేళ్ల సర్వీసులోపు ఉన్న వారిపై వేటు వేయాలని యోచిస్తున్నారు. ఇలా అంచలంచెలుగా. శాఖల వారీగా వారిని రోడ్డున పడేసేందుకు తుది నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు ఒక్క శాఖను కూడా మినహాయించే అవకాశం కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, పంచాయతీలు, మున్సిపల్ శాఖలో అదనంగా ఉద్యోగులు అదనంగా ఉన్న ఉద్యోగులను ఇంటికి పంపాలని జగన్ ప్రభుత్వం కటి న నిర్ణయం తీసుకోంది. ఈ రెండున్నర లక్షల మందినే కాకుండా ప్రస్తుతం వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న లక్షన్నర ఉద్యోగాలను కూడా భర్తీ చేసే యోచనలో ప్రభుత్వం లేదు. దీనిపై ఉద్యోగ సంఘాలు గగ్గులు పెడుతున్నాయి. ఇనుపతెరలు వెనక కూర్చుని ఉండే ప్రభుత్వాధినేతకు వీరి మొర ఎలా చేరుతుంది.

# ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ మాట నమ్మి దగాపడ్డా ఆంధ్రా ప్రజానీకం రండి... లోకేశ్‌తో కలిసి నడుద్దాం... మన తలరాతను మార్చుకుందాం... యువగళాన్ని జయపత్రం చేద్దాం.

- బోండా ఉమా, మాజీ ఎమ్మెల్యే

## విజయీభవ



కుప్పంలో లోకేష్ పాదయాత్ర ప్రారంభం సందర్భంగా నుదుటన తిలకం దిద్ది, హారతులు ఇచ్చి రక్షాబంధన్ కట్టిన తెలుగు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత.

## నేను సైతం



టీడీపీ యువనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు

## దైవాశీస్సులు



యువగళం పాదయాత్ర ప్రారంభించడానికి ముందు లోకేశ్ హెబ్రోను హౌస్ ఆఫ్ వర్షిప్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దల ఆశీర్వాదం అందుకున్నారు.

## ఆశీర్వాదం



పెనమలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బోడె ప్రసాద్ నాయకత్వంలో ఉయ్యూరు వీరమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## చంద్రన్న బిడ్డను చూడాలనే చంటిబిడ్డతో వచ్చా!

-5నెలల పాపతో లోకేష్ ను కలసిన మహిళ.



హుసేన్ బి, కుప్పం మండలం, సోడిగానిపల్లె.

చంద్రన్న మాకు దేవుడు లాంటోడు. ఆయన బిడ్డ పాదయాత్ర చేస్తున్నారని తెలిసి ఎలాగైనా చూడాలని 5నెలల చంటిబిడ్డతో వచ్చా. జగన్ చెప్పేవన్నీ మోసపు మాటలని తేలిపోయింది. ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు వైసీపీ నేతలు చెప్పినోళ్లకే పరిమితం. కులాలు, మతాలు,పార్టీల వారీగా ఎత్తిపట్టి అసలైన పేదలను పథకాలకు దూరం చేస్తున్నారు. చంద్రన్న పాలనలో ఎప్పుడూ ఇలా చేయలేదు.

## అన్యాయంగా ఇళ్లు కూల్చేశారయ్యా!

**లోకేష్ ఎదుట వైసిపి బాధిత మహిళల ఆవేదన**

కుప్పం: ఎన్టీఆర్ హౌసింగ్ లో భాగంగా టీడిపి హయాంలో ఇచ్చిన ఇంటిని అన్యాయంగా కూల్చేసారు... కుప్పంకు దళిత మహిళ శ్యామల లోకేష్ ఎదుట కన్నీటి పర్యంతమైంది. యువగళం తొలిరోజు పాదయాత్రలో బాధిత మహిళ శ్యామల వైసిపి సైకోల కారణంగా తాము ఏవిధంగా ఇబ్బందులు పడుతున్నది యువనేత ఎదుట గోడు వెళ్లబోసుకుంది. చెరువు పోరంబోకు అంటూ ఇల్లు తొలగించారు...అధికారులు వచ్చి ఇంట్లో సామాన్లు బయట పడేసి, కాలితో తన్ని బయటకి గెంటేశారు అంటూ ఆవేదన వ్యక్తంచేసింది. టీడిపి అధికారం వచ్చిన తరువాత అక్కడే ఇళ్లు కట్టించి దగ్గరుండి గృహప్రవేశం చేయిస్తా... ధైర్యంగా ఉండమ్మా అంటూ భుజంతట్టారు. మరో బాధిత మహిళ ధనమ్మ తమ బాధ తెలియజేస్తూ తమకున్న 17 సెంట్ల కొద్దిపాటి భూమిలో జొన్న పంట వేసుకుంటే ధ్వంసం చేశారు, ఇంటిని కూల్చేశారంటూ కన్నీళ్లు పెట్టుకుంది.

ఎన్నో ఏళ్లుగా అక్కడ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం, ఉన్నట్టుండి అధికారులు వచ్చి ప్రభుత్వ భూమి అంటూ స్వాధీనం పంటను ధ్వంసం చేశారని తెలిపింది. అధికారంలోకి వచ్చిన వెంటనే న్యాయం చేస్తానని లోకేష్ ధనమ్మకు హామీ



ఇచ్చారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పాలనలో వైసిపి సైకోల దురాగతాలకు ఈ సంఘటనలు అద్దంపడుతున్నాయని లోకేష్ పేర్కొన్నారు.

## లేనిమీటరుకు బిల్లు ఎక్కువొచ్చిందని అమ్మఒడి ఆపేశారు!



మల్లప్పగారి గోపాల్, సుద్దలకుప్ప గ్రామం, వి.కోట మండలం

నేను ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తిని. కూలీ పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నా. అమ్మఒడి పథకం పెట్టిన కొత్తలో ఇచ్చారు. కానీ గతేడాది నుండి ఆపేశారు. అదేమని ప్రశ్నిస్తే కరెంట్ బిల్లు ఎక్కువ వస్తుందని తీసేశామన్నారు. నా ఇంటికి కనీసం మీటరు కూడా లేదు. లేని మీటరుకు బిల్లు ఎక్కువ రావడమేంటి? ఇద్దరు ఆడపిల్లల్ని చదించుకోవాలి. ఆంక్షల పేరుతో పథకాలు తొలగిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై లోకేష్ చేస్తున్న పాదయాత్ర టీడీపీని మళ్లీ అధికారంలోకి తేవడం ఖాయం.

## శ్మశానంలో సెంటు ఇచ్చి వెనక్కి తీసేసుకున్నారు



-దిగువింటి పుష్ప, కుప్పం మండలం, అమిగానిపల్లి

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్మశానంలో సెంటు స్థలం ఇచ్చింది. స్మశాన ంలో ఏం చేసుకోవాలని అడిగినందుకు మరో చోట ఇస్తామని చెప్పి పట్టా వెనక్కి తీసుకున్నారు. జగన్ పాద యాత్రలో మాయ మాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక మోసం చేశారు. ప్రజల కోసం లోకేష్ బాబు చేపట్టిన పాద యాత్రతో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం.

చైతన్యరథం
https://www.telugudesam.org/

విద్యార్థుల దృష్టింతా చదువుపైనే ఉండాలి. క్రికెట్ గ్రౌండ్‌లో బ్యాట్స్ మ్యాన్ బంతిపై ఎలా గురిపెడతాడో అలా విద్యార్థులు విషయ పరిజ్ఞానంపై మనసంతా లగ్నం చేయాలి.

- నరేంద్రమోడీ, ప్రధానమంత్రి



# సింధు ఒప్పందంపై పాక్‌కు భారత్ నోటీసు



న్యూఢిల్లీ: సెప్టెంబరు 1960 నాటి సింధు నదీ జలాల ఒప్పందాన్ని అమలు చేయడంపై ఇస్లామాబాద్ మొండి వైఖరిని ప్రదర్శించిన నేపథ్యంలో దానిని సవరించాలంటూ పాకిస్థాన్‌కు భారత్ నోటీసులు జారీ చేసిందని ప్రభుత్వ వర్గాలు శుక్రవారం తెలిపాయి. సింధు జలాల కోసం సంబంధిత కమిషనర్ల ద్వారా జనవరి 25న నోటీసు పంపినట్లు వారు తెలిపారు. ఇండస్ జల ఒప్పందం (ఐడబ్ల్యుటీ)ను స్ఫూర్తితో అమలు చేయడంలో భారతదేశం ఎల్లప్పుడూ స్థిరంగా ఉందని, బాధ్యతాయుతమైన భాగస్వామిగా ఉందని ఆ వర్గాలు పేర్కొన్నాయి. "అయితే, పాకిస్థాన్ చర్యలు ఐడబ్ల్యుటీ నిబంధనలు, వాటి అమలుపై ప్రతికూలంగా ఉంటున్నాయి. ఒప్పందాన్ని సవరించడానికి తగిన నోటీసును జారీ చేయవలసిందిగా భారతదేశాన్ని బలవంతం చేసేలా ప్రవర్తించిందని" చెప్పాయి. భారత దేశం, పాకిస్థాన్ తొమ్మిదేళ్ల చర్చల తర్వాత 1960లో ఈ ఒప్పందంపై సంతకం చేశాయి. ప్రపంచ బ్యాంకు ఒప్పంద ంపై సంతకం చేసింది. జనవరి 26న ఒప్పందం అనేక నదుల జలాల వినియోగానికి సంబంధించి రెండు దేశాల మధ్య సహకారం, సమాచార మార్పిడి కోసం ఒక యంత్రాంగాన్ని నిర్దేశిస్తుంది. 2015 లో భారతదేశం కిషన్‌గంగా, రాటిల్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టల (హెచ్‌ఇపి)కి సంబంధించిన సాంకేతిక అభ్యంతరాలను పరిశీ లించడానికి తటస్థ నిపుణుడిని నియమించాలని పాకి స్థాన్ అభ్యర్థించింది. 2016లో, పాకిస్థాన్ ఏకపక్షంగా ఈ అభ్యర్థనను ఉపసంహరించు కుంది. దాని అభ్యంతరాలపై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ న్యాయనిర్ణేతగా ప్రతిపాదించిందని తెలిపాయి. 'ఐడబ్ల్యూటీలోని ఆర్టికల్ IX ద్వారా రూపొం దించిన వివాద పరిష్కారానికి సంబంధించిన గ్రేడెడ్ మెకానిజమ్‌కు విరుద్ధంగా పాకిస్థాన్ ఈ ఏకపక్ష చర్య ఉందని వారు చెప్పారు. ఈ విషయాన్ని తటస్థ నిపుణుడికి సూచించాలని భారతదేశం అభ్యర్థన చేసింది. "ఒకే ప్రశ్నలపై రెండు ఏకకాల ప్రక్రియలను ప్రారంభించడం, వాటి అస్థిరమైన లేదా విరుద్ధమైన ఫలితాల సంభావ్యత అపూర్వమైన, చట్టబద్ధంగా అనుకూలించలేని పరిస్థితిని సృష్టిస్తుంది, ఐడబ్ల్యుటీకి ప్రమాదం కలిగించే అవకాశం ఉందని" పేర్కొంది. ప్రపంచ బ్యాంకు 2016లోనే దీనిని గుర్తించి రెండు సమాంతర ప్రక్రియల ప్రారంభాన్ని 'పాజ్' చేయాలని, సంబంధిత రెండు దేశాలను సామరస్యపూర్వకమైన మార్గాన్ని అన్వేషించమని నిర్ణయం తీసుకుంది.

## భారత్ సకాల సాయం:శ్రీలంక

భారతదేశం సకాలంలో అందించిన సహాయం సంక్షోభ సమయం లో శ్రీలంక ఆర్థిక మనుగడకు హామీ ఇచ్చిందని భారత్‌లో శ్రీలంక రాయబారి మొరగోడా కృతజ్ఞతలు తెలిపారు. గత వారం భారత విదేశాంగమంత్రి జైశంకర్ కొలంబో పర్యటన రెండు దేశాల మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని ఆయన చెప్పారు. ఆర్థిక సంక్షోభంలో శ్రీలంకకు భారతదేశం మద్దతు ఇవ్వడం, గత వారం కొలంబో పర్యటన సందర్భంగా విదేశాంగ మంత్రి జైశంకర్ పొరుగు దేశాల మధ్య సంబంధాల్లో కొత్త అధ్యాయానికి తెరతీశారని భారతదేశంలోని మొరగోడా చెప్పారు.

## ప్రతి ఒక్కరి స్వేచ్ఛను గౌరవించాలి : ఆర్ఎస్ఎస్

న్యూఢిల్లీ: దేశంలో ప్రతి వ్యక్తి స్వేచ్ఛగా ఉన్నారని, ఒకరి స్వేచ్ఛను మరొకరు గౌరవించుకోవడం, రక్షించుకోవడం భారతీయులుగా మనల్ని గొప్పగా చేస్తుందని ప్రజలు మరచిపోకూడదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. జైపూర్‌లో గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో భగవత్ మాట్లాడుతూ, భారతీయులు బ్రిటిష్ వారికి బానిసలుగా మారడం అంతర్యుద్ధాల వల్లే తప్ప శత్రువుల దక్షత వల్ల కాదని బీఆర్ అంబేడ్కర్ మాటల్ని గుర్తుచేశారు.

## ఫిబ్రవరిలో రానున్న 12 చిరుతలు

న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్‌లోని కునోనేషనల్ పార్క్‌కు 12చిరుతలను తరలించేందుకు దక్షిణాఫ్రికాతో భారత్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖలోని సీనియర్ అధికారి శుక్రవారం తెలిపారు. ఈ ఒప్పందంపై గత వారం సంతకం చేశామని, ఫిబ్రవరి 15 నాటికి ఏడు మగ, ఐదు ఆడ చిరుతలు కునో చేరుకుంటాయని ఆయన చెప్పారు. దక్షిణాఫ్రికా పర్యావరణ శాఖ ప్రకటనలో దశాబ్దం పాటు ప్రతి సంవత్సరం 12 చిరుతలను పంపాలని ప్రణాళిక వేసింది. దీనికి సంబంధించి భారత్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. 12 దక్షిణాఫ్రికా చిరుతలు ఈ నెలలో కునోకు చేరుకుంటాయని భావించారు, దక్షిణాఫ్రికాలో కొన్ని ప్రక్రియలు కొంత సమయం పట్టిందని, బదిలీ ఆలస్యమవుతోందని ఆ అధికారి తెలిపారు. 12 చిరుతల్లో మూడింటిని క్వాజులు-నాటల్ ప్రావిన్స్‌లోని ఫిండా క్వారంటైన్ బోమా లో మరియు తొమ్మిది లింపోపో ప్రావిన్స్ లోని రూయిబెర్గ్ క్వారంటైన్ బోమాలో ఉంచబడ్డాయి.

# మేయర్ ఎన్నికపై 3న విచారణ



న్యూఢిల్లీ: ఢిల్లీ మేయర్ ఎన్నికను నిర్ణీత గడువులోగా నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) మేయర్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఫిబ్రవరి 3న విచారణకు జాబితా చేసేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం అంగీకరించింది. ఎంసీడీకి మేయర్ ఎన్నికను ముందస్తుగా నిర్వహించడంపై ఒబెరాయ్ తరపు సీనియర్ న్యాయవాది ఏఎం సింఘ్వీ చేసిన సమర్పణలను చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. ఇది ఫిబ్రవరి 3 న జాబితా చేయబడుతుందని చీఫ్ జస్టిస్ చెప్పారు. కొంతమంది కౌన్సిలర్లు సృష్టించిన గందరగోళం తరువాత, లెఫ్టినెంట్ గవర్నర్ నియమించిన ప్రిసైడింగ్ అధికారి ద్వారా మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసీడీ) సభ నిరవధికంగా వాయిదా వేయడంతో దేశ రాజధానిలో మేయర్ ఎన్నిక రెండోసారి గత మంగళవారం నిలిచిపోయింది. ఆప్ జాతీయ అధికార ప్రతినిధి సౌరభ్ భరద్వాజ్ గురువారం మేయర్ ఎన్నికలను నిర్వహించేలా ఆదేశాల కోసం సభా నాయకుడు ముఖేష్ గోయెల్, ఒబెరాయ్ సుప్రీం కోర్టును ఆశ్రయిందారని అన్నారు.

## వీధి కుక్క దాడిలో 70 మందికి గాయాలు

బిహార్‌లోని అరా పట్టణం శివగంజ్, షిట్లా తోలా, మహదేవ రోడ్డు, సదర్ హాస్పిటల్ ప్రాంతాల్లో వీధికుక్క స్వైరవిహారానికి 70 మంది గాయపడ్డారని భోజ్‌పూర్ పోలీస్ సూపరింటెండెంట్ ప్రమోద్ కుమార్ తెలిపారు. వీధి కుక్క కాటుకు గురైన క్షతగాత్రులంతా జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఎస్పీ తెలిపారు. పోలీసులు, పౌర అధికారులు కుక్క కోసం అన్వేషణ ముమ్మరం చేశారని, కొన్ని ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని కూడా మోహరించినట్లు ఎస్పీ చెప్పారు.

## జూన్, జూలైల్లో ఆదిత్య-ఎల్1 : ఇస్రో ఛైర్మన్

బెంగళూరు: సూర్యుడి అధ్యయనం చేయడానికి భారతదేశ మొదటి మిషన్ జూన్-జూలై నాటికి ప్రారంభించబడుతుందని ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ తెలిపారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఈ ఏడాది జూన్ లేదా జూలై నాటికి ఆదిత్య-ఎల్1 మిషన్‌ను ప్రయోగించాలని యోచిస్తోంది. ఆదిత్య-ఎల్1 అనేది సూర్యుడు. సౌర కరోనాను పరిశీలించిన మొదటి భారతీయ అంతరిక్ష యాత్ర. గురువారం జరిగిన విజిబుల్ లైన్ ఎమిషన్ కరోనాగ్రాఫ్ (వీఈఎల్‌సీ) పేలోడ్‌ను అందజేసే కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ మాట్లాడుతూ, ఆదిత్య-ఎల్1 మిషన్‌ను జూన్ లేదా జూలై నాటికి ప్రయోగిస్తామని, ఆగస్టు నాటికి మిషన్ లాంచ్ విండో ముగుస్తుందని చెప్పారు.

## ఉత్తర భారతదేశంలో బసంతి పంచమి వేడుకలు

ప్రయాగ్‌రాజ్(ఉత్తరప్రదేశ్): ఉత్తర భారత దేశంలో బసంతపంచమి వేడుకలు సంప్రదాయబద్ధంగా జరిగాయి. మాఘమేళాలో భాగంగా లక్షలాదిమంది భక్తులు గంగా, సంగమంలో పుణ్య స్నానాలు చేశారు. బసంత్ పంచమి సందర్భంగా సరస్వతి పూజలు చేశారు. ప్రయాగరాజ్ నగరంలో మాఘమేళాలో భాగంగా గంగా, యమునా నదుల సంగమం వద్ద భక్తులు ఆవు పేడను కాల్చి, పవిత్ర స్నానాలు చేశారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 32 లక్షల మంది భక్తులు గంగా నది సంగమంలో స్నానాలు చేశారని అదనపు మేళా అధికారి వివేక్ చతుర్వేది తెలిపారు.

# లిక్కర్ స్కాం కేసులో శరత్‌చంద్రారెడ్డికి బెయిల్



న్యూఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ పాలసీ ఈడీ కేసులో నిందితుడు శరత్‌చంద్రారెడ్డికి రౌస్ అవెన్యూ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. రూ. 2 లక్షల పూచి కత్తుపై జస్టిస్ నాగ్‌పాల్ ధర్మాసనం 14 రోజుల బెయిల్ మంజూరు చేసింది. నానమ్మ అంత్యక్రియల్లో కర్మకాండలు జరపాల్సిన నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇచ్చింది. బుధవారం శరత్ చంద్రారెడ్డి నానమ్మ చనిపోయారు. ఆమె అంత్యక్రియలు, కర్మకాండల కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రెండు వారాల బెయిల్ ఇవ్వాలని శరత్ తరపు న్యాయవాది కోర్టుకు విజ్ఞప్తి చేశారు. తాను నానమ్మ దగ్గరే పెరిగారని, ఆమె చివరి కోరిక మేరకు నానమ్మ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు అనుమతించాలని కోరారు. గతంలో సుప్రీంకోర్టు తీర్పులను అను సరించి శరత్ చంద్రారెడ్డికి బెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదని ఈడీ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరు వైపు వాదనలు విన్న న్యాయస్థానం మానవతా దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఉత్తర్వులు ఇచ్చింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

పాలనా వైఫల్యం వల్లనే వెనకబాటుతనం. భారత్, బంగ్లాదేశ్‌ల కంటే మేము వెనకబడి ఉన్నామంటే లోపభూయిష్టమైన పాలనా విధానమే. రాజకీయ పార్టీలు దేశం వైఫల్యాలను పరిశీలించాలి.
- మిఫ్తా ఇస్మాయిల్, పాకిస్థాన్ మాజీ ఆర్థిక మంత్రి



# పాక్‌లో పెట్రోలు కొరత

## లంకలా దివాలా దిశలో...!



చమురు సంక్షోభం వైపు వేగంగా దూసుకుపోతున్న పాకిస్థాన్‌లో ఆర్థిక పరిస్థితి క్రమంగా శ్రీలంకను తలపిస్తోంది. ఇస్లామాబాద్ విదేశీ కరెన్సీ కొరతను ఎదుర్కొంటోంది. ఇది వ్యాపారాలు వృద్ధి చెందడం కష్టతరం చేసింది డాన్ నివేదిక ప్రకారం. చమురు మార్కెటింగ్ కంపెనీలు సరఫరా తగ్గించిన తర్వాత ఖైబర్ పఖ్తుంఖ్వాలోని చాలా ప్రాంతాల్లో పెట్రోల్ బంక్‌ల వద్ద కార్లు, ద్విచక్ర వాహనాల క్యూలు కనిపిస్తున్నాయి. పెషావర్‌లోని చాలా పెట్రోలు పంపులు మూతబడి ఉన్నాయని, పాకిస్థాన్ స్టేట్ ఆయిల్ అండ్ షెల్ నడుపుతున్న ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద వాహనాలు పొడవాటి క్యూలు సాధారణంగా కనిపించేవని డ్రైవర్లను ఉటంకిస్తూ నివేదిక పేర్కొంది. పాకిస్థాన్‌లోని చాలా పెట్రోల్ బంకుల్లో చమురు నిల్వలు అయిపోయే దశలో ఉన్నాయి. పెషావర్‌లోని ఒక పెట్రోలు బంకు మేనేజర్‌ని ఉటంకిస్తూ,పెద్ద విద్యుత్తు అంతరాయం కారణంగా విద్యుత్ సరఫరా లేదని, తాము చమురు విక్రయాన్ని కొనసాగించడం ద్వారా దోపిడీకి గురయ్యే ప్రమాదాన్ని తీసుకోలేమని డాన్ నివేదిక పేర్కొంది. పెట్రోల్ పంపు వద్ద గంటల సేపు వేచి ఉండాల్సి వస్తోందని. ఫిల్లింగ్ మెషిన్ దగ్గరకు చేరుకున్న తర్వాత స్టేషన్‌లో ఆయిల్ సరఫరా అయిపోయిందని పలువురు వాపోతున్నారు. దేశీయ వినియోగదారులకు సహజ వాయువు సరఫరాను నిర్ధారించడానికి ఖైబర్ పఖ్తున్‌ఖ్వా డిసెంబరు 31న ప్రావిన్షియల్ రాజధానిలోని అన్ని సీఎన్‌జీ స్టేషన్లను నెలపాటు మూసివేసిన తర్వాత పెట్రోల్‌కు డిమాండ్ పెరిగింది. జనవరి 13 నాటికి, పాకిస్తాన్ విదేశీ నిల్వలు %ఖూణ% 4.6 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) జూన్‌లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశం మొత్తం బాహ్య రుణం %ఖూణ% 138 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉంటుందని అంచనా వేసింది. ఈ సంవత్సరం సుమారు 21 బిలియన్ల డాలర్లు తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. దీంతో దక్షిణాసియా పొరుగున ఉన్న శ్రీలంక మాదిరిగానే పాక్ కూడా డిఫాల్ట్‌గా చేరవచ్చనే భయాలు మొత్తం పరిస్థితిని పెంచింది. పాకిస్థాన్ సెంట్రల్ బ్యాంక్ ప్రకారం, కొనుగోలుదారులు దిగుమతుల కోసం చెల్లించడానికి డాలర్లను భద్రపరచలేక పోవడంతో దేశంలోని ఓడరేవులో సరుకులతో నిండిన షిప్పింగ్ కంటైనర్లతో నిండిపోతున్నాయి. నివేదికల ప్రకారం, అయిపోయిన విదేశీ నిల్వలను రక్షించడానికి విధించిన మూలధన నియంత్రణల ద్వారా డాలర్లను స్వదేశానికి తరలించకుండా నిరోధించబడ్డాయని విమానయాన సంస్థలు మరియు విదేశీ కంపెనీల సంఘాలు హెచ్చరించాయి.

## పనామా మాజీ అధ్యక్షుడిపై అమెరికా నిషేధం

పనామా సిటీ: పనామా మాజీ అధ్యక్షుడు రికార్డో మార్టినెల్లిపై అమెరికా శాశ్వత నిషేధం విధించింది. ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ఆయన విపరీతమైన అవినీతిలో పాల్గొన్నారని అమెరికా పేర్కొంది. బ్రెజిలియన్ నిర్మాణ దిగ్గజం ఓడెబ్రెచ్ట్ నుంచి మిలియన్ల డాలర్ల లంచాలను లాండరింగ్ చేసినందుకు యునైటెడ్ స్టేట్స్‌లో జైలు శిక్షను ముగించుకుని బుధవారం పనామాకు తిరిగి వచ్చిన మాజీ అధ్యక్షుడి కుమారుల్లో ఇద్దరికి కూడా నిషేధం వర్తిస్తుంది. 2009 నుంచి 2014 వరకు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మార్టినెల్లి ప్రభుత్వ కాంట్రాక్టులకు బదులుగా లంచాలను స్వీకరించినట్లు అమెరికా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆయన కుమారులు లూయిస్ ఎన్రిక్ మార్టినెల్లి లినారెస్, రికార్డో మార్టినెల్లి లినారెస్ బుధవారం సాయంత్రం పనామా చేరుకున్నారని నేషనల్ ఇమ్మిగ్రేషన్ సర్వీస్‌లోని ఒక అధికారి చెప్పారు.

## ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణి దాడి :11మంది మృతి

కైవ్(ఉక్రెయిన్): ఉక్రెయిన్ దేశంపై రష్యా తాజాగా మరోసారి క్షిపణులతో దాడి చేసింది. ఉక్రెయిన్‌లోని కైవ్ వెలుపల ఉన్న హ్లెవాఖా పట్టణంపై రష్యా క్షిపణులతో దాడి చేసిన ఘటనలో 11 మంది మరణించారు. ఈ దాడుల్లో మరో 11మంది తీవ్రంగా గాయపడ్డారు. ఒడెసాలోని నల్ల సముద్రం ప్రాంతంలో ఇంధన ట్యాంకులపై రష్యా దాడి చేసింది.

రాజధాని కైవ్‌లో రష్యా దాడిలో ఒకరు మరణించారు.

రష్యా క్షిపణుల దాడితో ప్రజలు మెట్రోస్టేషన్లలో తలదాచుకున్నారు. రష్యా సైన్యం దేశంపై ప్రయోగించిన 55 క్షిపణుల్లో 47 క్షిపణులను ఉక్రెయిన్ వైమానిక రక్షణ దళాలు కూల్చివేసినట్లు ఉక్రెయిన్ టాప్ జనరల్ పేర్కొన్నారు.

## నౌక మునక: 8మంది జలసమాధి



టోక్యో: జపాన్ సమీపంలో ఓడ మునిగిపోవడంతో 8 మంది జలసమాధయ్యారు. వారిలో ఆరుగురు చైనా పౌరులున్నారు జపాన్ కోస్ట్ గార్డ్, మిలిటరీ నుంచి అనేక నౌకలు, విమానాలు, అలాగే దక్షిణ కొరియా కోస్ట్ గార్డ్, ప్రైవేట్ షిప్‌లు సెర్చ్ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. 13 మంది సిబ్బందిని వెలికితీశారు. సుదూర నైరుతి జపాన్‌లోని జనావాసాలు లేని డాంజో దీవులకు పశ్చిమాన 110 కిలోమీటర్ల (68 మైళ్ళు) దూరంలో ఉన్న స్థానం నుంచి జిన్ టియాన్ మంగళవారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకుందని తెలుస్తోంది. జపాన్ తీరంలో ఓడ నీటిలో మునిగిపోవడంతో ఆరుగురు చైనా జాతీయులతో సహా ఎనిమిది మంది మరణించారని చైనా దౌత్యవేత్త గురువారం మీడియాకు తెలిపారు. కనుగొన్న 13 మందిలో ఎనిమిది మంది మరణించినట్లు నిర్ధా దీరిలో ఆరు వవవారిలో ఆరుగురు చైనీయులున్నారనిఫుకుయోకా నగరంలో చైనా కాన్సుల్ జనరల్ లు గుయిజున్ తెలిపారు.

## పెరూలో ఆహార కొరత



లిమా: పెరూలో గత డిసెంబరు ప్రారంభంలో మాజీ అధ్యక్షుడు పెడ్రో కాస్టిల్లో బహిష్కరణ తర్వాత చెలరేగిన నిరసనలు పదేపదే హింసాత్మకంగా మారాయి. నిత్యం దేశంలో ఎక్కడో ఒకచోట నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. గత బుధవారం లిమాలో పెరూవియన్ అధ్యక్షురాలు బోలువార్టేకు వ్యతిరేకంగా నిరసనకారులు కవాతు చేశారు. పెరూలో ఇంధనం, ఆహారం ధరలతో పాటు నిత్యావసరాల ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. అధ్యక్షురాలు డినా బోలువార్టే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు అత్యంత తీవ్రంగా ఉన్న దేశ దక్షిణ ప్రాంతంలో సరుకు రవాణాకు డజన్ల కొద్దీ రోడ్‌బ్లాక్‌లు అడ్డుపడుతున్నాయి.

## మార్చి ఆఖరుకు ఉక్రెయిన్‌కు లియోపార్డ్ ట్యాంకులు: జర్మనీ



మెకర్న్, జర్మనీ: రష్యా దాడిని తిప్పికొట్టేందుకు ఉక్రెయిన్‌కు సహాయార్థం జర్మనీ ప్రతిజ్ఞ చేసిన చిరుతపులి (లియోపార్డ్) ట్యాంకులు మార్చి చివరిలోగానీ ఏప్రిల్ ప్రారంభంలోగానీ వస్తాయని రక్షణ మంత్రి బోరిస్ పిస్టోరియస్ గురువారం తెలిపారు. జర్మన్ మార్డర్ పదాతిదళ పోరాట వాహనాలపై ఉక్రెయిన్ దళాలకు శిక్షణ రాబోయే కొద్దిరోజుల్లో ప్రారంభమవుతుంది. లియోపార్డ్‌పై ఉక్రెయిన్ సైనికులకు శిక్షణ మరికొంత ఆలస్యమవుతుందని ఆయన తెలిపారు.

## ఇస్లామిక్ స్టేట్ మిలిటెంట్ల హతం

వాషింగ్టన్: ఉత్తర సోమాలియాలోని రిమోట్‌లో ఇస్లామిక్ స్టేట్ గ్రూప్ అధికారిని, మరో 10 మంది తీవ్రవాద కార్యకర్తలను అమెరికా ప్రత్యేక ఆపరేషన్స్ బలగాలు హతమార్చాయని డెన్ అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పరిపాలన విభాగం గురువారం ప్రకటించింది. గ్లోబల్ టెర్రరిస్ట్ ఆర్గనైజేషన్‌కు కీలకమైన ఆర్థిక సహాయకారుడు బిలాల్ అల్-సుదానీని లక్ష్యంగా చేసుకుని బుధవారం నాడు చేపట్టిన ఆపరేషన్ పర్వత గుహ సముదాయంలో జరిగింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

## వ్యవసాయం

> చేపల వ్యాపారంలోకి దిగాలనుకుంటే తగినంత భూమిని ఎంచుకోండి. భవిష్యత్తులో మీ వ్యాపారాన్ని విస్తరించేటప్పుడు అది మీకు ఉపయోగపడుతుంది. లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయి.



# చేపల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

శీతాకాలంలో చేపల్లో రోగ నిరోధకశక్తి తక్కువగా ఉండి మృత్యువాత పడుతుంటాయి. ఈ సమస్య నుంచి బయటపడాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి. నాణ్యమైన మేత వేస్తూ మంచినీటి చెరువుల్లో చేపలు పెంచితే ఆదాయం ఆశాజనకంగా ఉంటుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. 100 కిలోల మేతలో 15కిలోల వేరుశనగ చెక్క మినరల్స్ వాడాలని నిపుణులు సూచిస్తున్నారు. అవకాశం ఉన్న చోట "ఏరియేటర్స్" అమర్చితే చేప పెరుగుదలలో వేగం ఉంటుంది. మొదటి మూడు, నాలుగు నెలల్లో చేప పెరుగుదల వేగం ఆధారంగా చలికాలంలో రోగనిరోధక శక్తి అంచనా వేసుకోవాలి. పేను సమస్య పరిష్కారానికి కర్రలు, సంచులను మార్చుకోవాలి. సాధారణ పద్ధతిలో ఎకరాకు ఎనిమిది నెలల్లో 25 టన్నుల దిగుబడి వస్తుంది. అయితే ఎకరాకి పెట్టుబడి రూ.2 లక్షలకు పైగా అవుతుంది. కొన్ని పంటలకు నష్టం వచ్చినా, మరో పంటలో సులభంగా లాభాలు పొందవచ్చు.






తెలుసుకుందాం..

## హైడ్రోపోనిక్స్ వ్యవసాయం అంటే ఏమిటి?

హైడ్రోపోనిక్స్ వ్యవసాయం అంటే కేవలం నీరు, ద్రవరూపంలో ఉన్న సూక్ష్మ పోషకాలను పంపిణీ చేసేందుకు ట్యాంకర్, పైపులతో కూడిన నిర్మాణ స్వరూపం ద్వారా సాగు చేయడం. హైడ్రోపోనిక్స్ వ్యవసాయం అనేది విదేశాల్లో బాగా పాపులర్ అయింది. ఇప్పుడిప్పుడే ఈ నూతన వ్యవసాయ పద్ధతి ఇండియాలోకి అడుగుపెడుతోంది. ఈ పద్ధతిలో వ్యవసాయం చేయాలంటే మట్టి అవసరం లేదు. నీరు కూడా చాలా తక్కువ. ఇక క్రిమిసంహారక మందుల ఖర్చు కూడా ఎక్కువ ఉండదు. కొబ్బరి పీచుతో తయారుచేసిన కోకోపిట్‌ను ట్రేలలో పరిచి అందులో విత్తనాలు వేస్తారు. ట్రేలను నీళ్లతో తడిపితే చాలు. ఇక మొలకలు వచ్చి తర్వాత డ్రిప్ పద్ధతిలో నేరుగ వేళ్లకే సాగునీరు అందిస్తారు. ఇక మొక్కలు పెరగడానికి అవసరమయ్యే నత్రజని, క్యాల్షియం, జింక్, ఐరన్ వంటివన్నీ డ్రిప్ ద్వారా అందిస్తారు.

సమాచారం

## అరటిలో నులి పురుగు, పేనుబంక నివారణ చర్యలు

అరటిని నాటే సమయంలో కార్బోఫ్యూరాన్ 3G లేదా ఫోరేట్ 10G ఏ10 గ్రా/ వాడాలి. లేదా 250-400 గ్రాముల వేపపిండిని వేయాలి. పేనుబంక ద్వారా అనేక వైరస్‌లు తోటని నాశనం చేస్తాయి. బంచీ టాప్ వైరస్‌కి వాహకంగా ఉంటుంది. ఇవి రసాన్ని పీల్చి మొక్కల నాశనానికి కారణం అవుతాయి. అధిక తేమ శాతం వీటి తాకిడికి అనుకూలంగా ఉంటుంది. పేనుబంక ఎక్కువగా ఆకుల దిగువ బాగాన ఉంటాయి. 10-15 రోజుల వ్యవధిలో మోనోక్రోటోఫాస్ (0.05%) లేదా మలాథియాన్ (0.1%) పిచికారీ చేయడం వలన పేనుబంకని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. ఇది పునరావృతం కాకుండా నిరోధించడానికి ఫోరేట్ ఏ 1.0 కిలో/హెక్టారు మొక్కలపై కాకుండా నేలలో వేసుకోవాలి.



## పంట ధరలు

| | | | |
|---|---|---|---|
| ఉల్లిపాయలు | 23 | బంగాళాదుంప | 30 |
| టమోటా | 14 | క్యాబేజీ | 15 |
| పచ్చిమిరపకాయలు | 20 | అల్లం | 82 |
| బీట్‌రూట్ | 24 | వంకాయలు | 14 |
| క్యారెట్ | 25 | దోసకాయ | 30 |
| | | వెల్లుల్లి | 102 |

## 'బెగోనియా'తో ఇంటి అందాలు రెట్టింపు

బెగోనియా.. అడుగు కంటే తక్కువ ఎత్తు, 4 అంగుళాల మేర వెడల్పు... చూడ్డానికి చిట్టిమొక్కే అయినా, రంగురంగుల పువ్వులను ఉత్పత్తి చేయడంలోనూ.. ఇంటికి కొత్తశోభను తేవడంలోనూ గట్టి మొక్కే... ఈ బెగోనియా మొక్కలు బాల్కనీలో, డాబాపైన పెంచితే మీ ఇంటి అందాన్ని రెట్టింపు చేస్తాయి. తెలుగు, ఎరుపు, గులాబీ, పసుపు, నారింజ రంగుల్లో పువ్వులను అందిస్తాయి. ఇంటిలోపల కంటైనర్లలో కూడా పెంచుకోవచ్చు. ఈ మొక్కలు ఎక్కువగా నీడ పట్టున పెరుగుతాయి. విండో బాక్సుల్లో, బాల్కనీలో కుండీల్లోగానీ పెంచుకోవచ్చు. బెగోనియా మొక్కలు ఏకరీతిగా ఉంటాయి. విత్తనాల నుంచి సులభంగా మొలకెత్తుతాయి. ఆకులు, కాండం నుంచి కూడా వ్యాప్తి చెందుతుంది. వాక్స్ బెగోనియా, ట్యూబరస్ బెగోనియా, కేన్ బెగోనియా, రైజోమాటస్ బెగోనియా, రెక్స్ బెగోనియా వంటి రకాలు ప్రస్తుతం విరివిగా దొరుకుతున్నాయి.



# చిత్రం

చైతన్యరథం

https://www.telugudesam.org/

తారకరత్న ఆరోగ్యంగానే ఉన్నారని వైద్యులు చెబుతున్నారు. ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు చంద్రబాబు ఆరా తీస్తున్నారు. బెంగళూరు తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు' -బాలకృష్ణ





13 'ఆర్ఆర్ఆర్' ఆస్కార్ అవార్డు సొంతం చేసుకుంటుందో లేదో తెలియాలంటే మార్చి 13 వరకు వేచి చూడాల్సిందే.



## తెలుగింటి సత్యభామ జమున ఇకలేరు

తెలుగింటి సత్యభామగా గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నటి జమున (86) కన్నుమూశారు. గతకొంతకాలంగా వయోసంబంధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న జమున హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆమె మృతిపట్ల పలువురు సినీ రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. జమున 1936 ఆగస్టు 30న నిప్పని శ్రీనివాసరావు, కౌసల్యాదేవి దంపతులకు హంపీలో జన్మించారు. ఆమె బాల్యమంతా గుంటూరు జిల్లా దుగ్గిరాలలో గడిచింది. తల్లి దగ్గరే సంగీతం, హార్మోనియం నేర్చుకున్నారు. 1953లో విడుదలైన పుట్టిల్లు ఆమె తొలిచిత్రం.



## తారకరత్నకు అస్వస్థత. బెంగళూరు తరలిస్తాం : బాలకృష్ణ

సినీనటుడు నందమూరి తారకరత్న అస్వస్థతకు గురయ్యారు. తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్రలో ఆయన సొమ్మసిల్లి పడిపోయారు. తారకరత్నకు పల్స్ పడిపోవడంతో హుటాహుటిన ఆయన్ను కుప్పంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తారకరత్న ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తెలిపారు. బాలకృష్ణ మాట్లాడుతూ.. 'ప్రస్తుతం తారకరత్న బీపీ 120/80 చూపిస్తుంది. గుండెలో ఎడమవైపు 90 శాతం బ్లాక్ అయింది. మిగతా అన్నీ బాగానే ఉన్నాయి. ప్రస్తుతం ప్రాథమిక చికిత్స అందించారు' అని బాలకృష్ణ వెల్లడించారు.

# క్రీడలు

భారత్, న్యూజిలాండ్ 2వ టీ20 మ్యాచ్ జనవరి 29న జరగనుంది.



## ఓటమితో కెరీర్‌కు వీడ్కోలు పలికిన సానియా మీర్జా

భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జాకు నిరాశే ఎదురయింది. విజయంతో గ్రాండ్‌స్లామ్ కెరీర్‌ను ముగించాలనుకున్న ఆమె ఆశలు ఫలించలేదు. ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో సానియా మీర్జా-రోహన్ బోపన్న జోడీ ఓటమిపాలైంది. ఫైనల్‌లో బ్రెజిలియన్ జోడీ లూయిసా స్టెఫానీ, రాఫెల్ మాటోస్ చేతిలో 7-6, 6-2తో సానియా జోడీ ఓటమిచవిచూసింది. దీంతో ఓటమితో టెన్నిస్ కెరీర్‌కు సానియా వీడ్కోలు పలికినట్లయింది.

### రేపటి మ్యాచ్‌లు

ఇండియా x న్యూజిలాండ్

(రా.7.00 నుండి)

# న్యూజిలాండ్‌పై విజయంతో అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్లో భారత్

భారత మహిళల క్రికెట్ జట్టు అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్లో న్యూజిలాండ్‌పై 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్‌ను లెగ్ స్పిన్నర్ పర్శవి చోప్రా దెబ్బ తీసింది. మూడు వికెట్లు పడగొట్టింది. మిగతా బౌలర్లు కూడా రాణించడంతో నిర్ణీత ఓవర్లలో కివీస్ 9 వికెట్ల కోల్పోయి 107 రన్స్ చేసింది. 108 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత జట్టు 14.2 ఓవర్లలోనే మ్యాచ్ ముగించింది. షెఫాలీ వర్మ 10, సౌమ్య తివారీ 22 పరుగులకే ఔట్ అయ్యారు. మరో ఓపెనర్ శ్వేతా సెహ్రావత్ 61 నాటౌట్, జి. త్రిష 5 నాటౌట్‌గా నిలిచి జట్టును గెలిపించారు. టీమిండియా ఫైనల్లో రెండో సెమీఫైనల్ విజేతతో తలపడనుంది. ఫైనల్ బెర్తు కోసం ఇంగ్లండ్, ఆస్ట్రేలియా జట్లు పోటీపడుతున్నాయి. తొలిసారి నిర్వహిస్తున్న అండర్ -19 వరల్డ్ కప్‌లో షెఫాలీ వర్మ కెప్టెన్సీలో టీమిండియా అదరగొట్టింది. ఆస్ట్రేలియా చేతిలో పరాజయం తప్పిస్తే అన్ని మ్యాచుల్లోనూ అద్భుత ప్రదర్శన చేసింది. ఫైనల్ చేరి చరిత్ర సృష్టించేందుకు అడుగు దూరంలో నిలిచింది.



# దమ్మున్న మగాడు లోకేష్

**టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**



# టీడీపీ యువరక్తం ఉరకలేస్తోంది!

- పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే

## యువగళంతో నవశకానికి శ్రీకారం

- మాజీమంత్రి అమర్ నాథ్ రెడ్డి

## యువగళమే వైసిపి పతనానికి నాంది!

-టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య

### పాదయాత్ర పూర్తి చేసుకుని పీఈఎస్ ఆసుపత్రికి వచ్చిన లోకేష్





























